


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

బుధవారం 20 ఆగస్టు 2025 పేజీలు 10

ఆదిలాబాద్
మంచిర్యాల
నిర్మల్ - కొమరం భీం
ఆసిఫాబాద్


భూభారతిలో భూ సమస్యల

## పరిష్కారంలో సర్వేయర్లదే కీలక పాత్ర

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల ప్రతినిధి,ఆగస్టు 19, సూర్య మేజర్ న్యూస్ :**

రాష్ట్రంలో నెలకొన్న భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి చట్టం-2025 రెవెన్యూ సదస్సులలో భూ సమస్యలపై



అందిన దరఖాస్తులను పరిష్కరించడంలో సర్వేయర్లదే కీలక పాత్ర అని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2వ బ్యాచ్ లైసెన్స్ సర్వేయర్ల శిక్షణ కార్యక్రమానికి భూ కొలతల శాఖ అధికారి శ్రీనివాస్ తో కలిసి హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం చట్టాన్ని ప్రవేశపెట్టి రెవెన్యూ సదస్సులు నిర్వహించి దరఖాస్తులు స్వీకరించిన జరిగిందని, ఈ దరఖాస్తులను రికార్డులతో సరిచూసి క్షేత్రస్థాయిలో

(మిగితా..2లో)

## భారీ వర్షాలపై అప్రమత్తంగా ఉండాలి



◆ పరివాహక ప్రాంతాల ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలి ◆ లోతట్టు గ్రామాల ప్రజలను ముందుగానే సమాచారం ఇచ్చి రక్షణ చర్యలు చేపట్టాలి ◆ దెబ్బతిన్న రహదారులు, వంతెనల మరమ్మత్తులను నాణ్యతతో పునర్నిర్మించేలా అంచనాలు సిద్ధం చేయాలి ◆ తక్షణ సహాయక చర్యలు చేపట్టాలని మంత్రి జూపల్లి ఆదేశాలు

**నిర్మల్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లాలో కురుస్తున్న నిరంతర భారీ వర్షాల కారణంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తక్షణ సహాయక చర్యలు చేపట్టాలని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు అధికారులను ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆయన జిల్లా స్థాయి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ,భారీ వర్షాలతో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. గత వారం రోజులుగా విస్తారంగా వర్షాలు కురుస్తుండడంతో నదులు, వాగులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయని, పరివాహక ప్రాంతాల ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని సూచించారు. ఎగువ ప్రాంతాల్లో అధిక వర్షపాతం కారణంగా కడెం,స్వర్ణ, గడ్డన్న వాగు ప్రాజెక్టుల నుండి నీటిని దిగువకు విడుదల చేయడం జరుగుతుందని, లోతట్టు గ్రామాల ప్రజలను ముందుగానే సమాచారం ఇచ్చి రక్షణ చర్యలు చేపట్టాలని మంత్రి అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

మిగతా 2లో

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న

## పథకాలు అర్హులైన గిరిజనులకు అందించాలి

**- జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే**

**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ఫలాలు అర్హులైన గిరిజనులకు అందే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో దర్తీ అభ జన్ జాతీయ గ్రామ్ ఉత్కృష్ణ అభియాన్, ఆది ఖర్మ



యోగి అభియాన్ కార్యక్రమంలో భాగంగా సంబంధిత శాఖల అధికారులు, జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనర్లతో నిర్వహించిన సమావేశానికి హాజరయ్యారు.. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధానమంత్రి జూగా పథకంలో భాగంగా ఆది కర్మ యోగి కార్యక్రమాల ద్వారా జిల్లాలోని 12 మండలాలలో గల 102 గ్రామాలలో ఉన్న గిరిజనులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టే సంక్షేమ పథకాలు ప్రతి గిరిజన కుటుంబానికి చేరే విధంగా బ్లాక్ స్థాయి (మండల) మాస్టర్ ట్రైనర్లు, గ్రామస్థాయి శిక్షకులు శిక్షణ ఇవ్వాలని తెలిపారు.

( మిగితా...2లో )

యూరియాను వ్యవసాయ సాగుకు

## మాత్రమే వినియోగించాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



యూరియా అక్రమంగా

## తరలిస్తే చర్యలు తప్పవు

**ఖానాపూర్ సూర్య మేజర్ న్యూస్ :**

మండల వ్యవసాయ అధికారి జగదీశ్వర్ యూరియా అక్రమంగా సరిహద్దు జిల్లాలకు తరలిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. మంగళవారం దీనిని ఉద్దేశించి ఆయన ఖానాపూర్ ఆటో డ్రైవర్ లతో సమావేశం నిర్వహించి అవగాహన కల్పించారు. ఆటోనే జీవనాధారంగా ఉన్న డ్రైవర్లు అనవసరంగా ఇబ్బందులు పడవద్దని , అక్రమంగా యూరియా మరియు డిఏపి సరిహద్దు జిల్లాలకు తరలిస్తే చర్యలు తప్పవని చెప్పారు.వ్యవసాయ విస్తరణ అధికారి రాకేష్ మరియు ఆటో డ్రైవర్లు జవిద్, ఆశన్న తదితరులు పాల్గొన్నారు.




## ఎరువులు, మందులను అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు

**- జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే**

**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

రైతులకు ఎరువులు, మందులను అధిక ధరలకు విక్రయిస్తే సంబంధిత షాపుల యజమానులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని గాంధీ చౌక్ లో గల శ్రీ శ్రీనివాస ఫర్టిలైజర్ షాప్ ను ఆకస్మికంగా సందర్శించి రిజిస్టర్లు, ఈ-పాస్ యంత్రం, ధరల పట్టిక, స్టాకు నిల్వలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు అడిగిన మందులను నిర్ణీత ధరలకు మాత్రమే విక్రయించాలని, అదనంగా మందులు విక్రయించే వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. కొనుగోలు చేసిన అంశాలకు సంబంధించి రైతులకు నగదు రసీదును



రైతులకు అందించాలని తెలిపారు. జిల్లాలో యూరియా నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని, కృత్రిమ కోరత సృష్టిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. రైతులు వ్యవసాయ శాఖ అధికారులు అందించే సూచనలను పాటిస్తూ, పంట మెలకువలు తెలుసుకుని, యూరియా, ఇతర మందులను మోతాదు ప్రకారం పిచికారి చేయాలని, అధిక దిగుబడి పొందాలని తెలిపారు. మందులను మోతాదుకు మించి వినియోగించకూడదని, మందులు కొనుగోలు చేసిన రసీదులను రైతులు జాగ్రత్తగా భద్రపరచుకోవాలని తెలిపారు. రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం యూరియా, విత్తనాలు, మందులను సాగుకు అనుకూలంగా పంపిణీ చేస్తుందని, రైతులు అవకాశాన్ని వినియోగించుకుని పంట సాగు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ ఎ. డి. ఎ. మిలింద్ కుమార్, సంబంధిత అధికారులు, రైతులు పాల్గొన్నారు.



సూర్య www.suryaa.com



# భారీ వర్షాలపై అప్రమత్తంగా ఉండాలి

**- పరివాహక ప్రాంతాల ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలి - లోతట్టు గ్రామాల ప్రజలను ముందుగానే సమాచారం ఇచ్చి రక్షణ చర్యలు చేపట్టాలి - దెబ్బతిన్న రహదారులు, వంతెనల మరమ్మత్తులను నాణ్యతతో పునర్నిర్మించేలా అంచనాలు సిద్ధం చేయాలి- తక్షణ సహాయక చర్యలు చేపట్టాలని మంత్రి జూపల్లి ఆదేశాలు**

మొదటి పేజీ తరువాయి...




రైతులు, మత్స్యకారులు, పశువుల కాపరులు నదీ పరివాహక ప్రాంతాలకు వెళ్లవద్దని గ్రామాల వారీగా ప్రజలకు హెచ్చరికలు జారీ చేయాలని సూచించారు. భారీ వర్షాలు, వరదల కారణంగా రహదారులు, వంతెనలు, నివాస గృహాలు దెబ్బతిన్న నేపథ్యంలో సంబంధిత శాఖలు తక్షణమే సర్వే చేసి నివేదికలను సిద్ధం చేసి ప్రభుత్వానికి సమర్పించాలని ఆదేశించారు. దెబ్బతిన్న రహదారులు, వంతెనల మరమ్మత్తులను నాణ్యతతో పునర్నిర్మించేలా అంచనాలు సిద్ధం చేయాలని సూచించారు. అలాగే వరదల కారణంగా నీట మునిగిన వరి, మొక్కజొన్న, పత్తి, కూరగాయల పంటలను తక్షణమే సర్వే చేసి నివేదికలను ప్రభుత్వానికి పంపాలని వ్యవసాయ శాఖ అధికారులకు ఆదేశించారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో త్రాగునీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని, క్లోరినేషన్ తప్పనిసరిగా చేపట్టాలని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. వర్షాకాలం కారణంగా సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున వైద్య శాఖ అధికారులు తక్షణమే వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి చికిత్సలు అందించాలని ఆదేశించారు. ఫీవర్ సర్వే చేపట్టి డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి వ్యాధులకు ప్రత్యేక చికిత్సలు అందించాలని సూచించారు. ప్రతి శాఖ సమన్వయంతో పనిచేయాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తక్షణ సహాయక చర్యలు చేపట్టాలని మంత్రి స్పష్టంచేశారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మండలాల వారీగా, శాఖల వారీగా భారీ వర్షాల వల్ల జరిగిన నష్టాన్ని ఫోటో ఎగ్జిబిషన్, పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మంత్రికి వివరించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ దండె విట్టల్, ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్, జిల్లా ఎస్పీ జానకి షర్మిల, అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## భారీ వర్షాలపై అప్రమత్తం

### - కడెం ప్రాజెక్టు ను పరిశీలించిన మంత్రి జూపల్లి

**కడెం,ఆగస్టు19,సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా కడెం ప్రాజెక్టును ఉమ్మడి జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు మంగళవారం సందర్శించారు. ప్రాజెక్టులోకి వస్తున్న వరదనీటి ఇన్ఫ్లో, అవుట్‌ఫ్లోపై ఇంజనీరింగ్ అధికారుల నుంచి వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, భారీ వర్షాలు నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ప్రాజెక్టు వద్ద ఎలాంటి ప్రమాదం తలెత్తకుండా ఇప్పటికే 9 కోట్ల రూపాయల నిధులతో




మరమ్మతు పనులు పూర్తిచేశామని వెల్లడించారు. వర్షాల ప్రభావంతో లోతట్టు ప్రాంతాలు, గ్రామాల్లో రహదారులు దెబ్బతిన్నాయని, రవాణా సౌకర్యాన్ని మెరుగుపరచేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. భారీ వరదల కారణంగా పంట పొలాలు, నివాస గృహాలు, రహదారులు నష్టపోయాయని మంత్రి పేర్కొన్నారు. వర్షాలు తగ్గిన అనంతరం సంబంధిత శాఖలు సర్వే చేసి, నష్టాన్ని అంచనా వేసి, ప్రభుత్వానికి నివేదిక పంపుతాయని, అనంతరం బాధితులకు ఆర్థిక సాయం అందజేస్తామని హామీ ఇచ్చారు.వరద నీటిలో కొట్టుకుపోయిన ఒక మత్స్యకారుని కోసం గాలింపు చర్యలు జరుగుతున్నాయని, ఆ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని మంత్రి అన్నారు. కడెం ప్రాజెక్టు పరిసర ప్రాంతాల్లో టూరిజం అభివృద్ధిపై దృష్టి పెట్టి, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే చర్యలు చేపడతామని వెల్లడించారు.ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు సమాచారం అందించాలని, అవసరమైన సహాయక చర్యలు వెంటనే చేపట్టాలని మంత్రి అధికారులను ఆదేశించారు. వాగులు, నదులు, ప్రాజెక్టు లోతట్టు ప్రాంతాల్లో నివసించే ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, జిల్లా ఎస్పీ జానకి షర్మిల, ఎమ్మెల్సి దండేవిట్టల్,ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నాకళ్యాణి, అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

### యూరియాను వ్యవసాయ సాగుకు

## మాత్రమే వినియోగించాలి

### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల,ఆగస్టు 19, సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లాలో వ్యవసాయ సాగుకు అవసరమైన యూరియా సమృద్ధిగా ఉందని, యూరియాను పంట సాగుకు మాత్రమే వినియోగించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని కోటపల్లి మండలం పార్‌పల్లి గ్రామ వద్ద ఏర్పాటుచేసిన అంతర్రాష్ట్ర చెక్ పోస్ట్ ను రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా, జైపూర్ ఎ.సి.పి. వెంకటేశ్వర్లు అధికారులతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సమృద్ధిగా యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని, రెవెన్యూ, పోలీస్, వ్యవసాయ శాఖల సమన్వయంతో ఏర్పాటు చేసిన టాస్క్ ఫోర్స్ టీం ద్వారా యూరియా అక్రమ రవాణా జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో 2 వేల 500 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని, గత సంవత్సరం ఆగస్టు 19 నాటితో పోలిస్తే 500 మెట్రిక్ టన్నుల యూరియా ఎక్కువగా విక్రయించడం జరిగిందని తెలిపారు. యూరియా లేదనే అవాస్తవాన్ని ఎవరు నమ్మకూడదని, సాగుకు అవసరమైన 3 బస్తాలలో 2 బస్తాలను ఇప్పటికే రైతులకు అందించడం జరిగిందని, మిగిలిన 1 వస్తా యూరియాను సకాలంలో అందిస్తామని తెలిపారు. రైతులకు రాయితీతో 265 రూపాయలకు ఒక బస్తా చొప్పున యూరియా అందించడం జరుగుతుందని, పంట సాగుకు తప్ప ఇతర అవసరాలకు వినియోగించకూడదని తెలిపారు. అధిక మొత్తంలో యూరియా




కొనుగోలు చేసే వారి వివరాలను పరిశీలించడం జరుగుతుందని, అక్రమ రవాణా జరగకుండా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. 14వ తేదీన సరైన ఆధారాలు లేకుండా అక్రమంగా యూరియా రవాణా చేస్తున్న వాహనాన్ని పట్టుకొని సంబంధిత వ్యక్తులపై 6ఎ కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. యూరియా విక్రయ దుకాణదారులు తమ దుకాణంలో యూరియా నిల్వలు, ధరల పట్టికను ప్రదర్శించాలని, వ్యవసాయ శాఖ అధికారులు యూరియా సంబంధిత వివరాలతో ప్రతిరోజు నివేదిక అందించాలని తెలిపారు. డ్రోన్ల ద్వారా పిచికారి చేసే మినీ యూరియా జిల్లాలోని చెన్నూర్ లో అందుబాటులో ఉందని, అవసరం కలిగిన రైతులు వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### భూభారతిలో భూ సమస్యల పరిష్కారంలో సర్వేయర్లదే కీలక పాత్ర

### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మొదటి పేజీ తరువాయి...

పరిశీలించి పరిష్కరించడం జరుగుతుందని, ఈ ప్రక్రియలో సర్వేయర్ల పాత్ర కీలకమైనదని తెలిపారు. 1971లో ఆనాటి ఉమ్మడి రాష్ట్రంలో భూ రికార్డుల నిర్వహణ సక్రమంగా లేకపోవడం తో ఇనాం, సీలింగ్ చట్టం ప్రవేశపెట్టి ఒకే సర్వే నెంబర్ లో పెద్ద మొత్తంలో భూ విస్తీర్ణం కలిగిన భూస్వాముల నుండి 10 ఎకరాలు సీలింగ్ చట్టం క్రింద తీసుకోవడం





జరిగిందని తెలిపారు. టేనేంట్ యాక్ట్ క్రింద భూస్వాముల నుండి లీజుకు తీసుకుని సాగు చేస్తున్న కౌలుదారుకు హక్కు కల్పించి సీలింగ్ నుండి పట్టా ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఒకే సర్వేనెంబర్ పట్టా, సీలింగ్, కాంప్లికేషన్ రకాల భూములను గుర్తించి రికార్డుల ప్రకారం చర్యలు తీసుకునేవారని, 1973 -74 నుండి రెవెన్యూ వ్యవస్థ ప్రారంభమైన తర్వాత 100 ఎకరాలలో 10 ఎకరాలు సీలింగ్ పట్టా చేయడం జరిగిందని తెలిపారు. సర్వేయర్లు దరఖాస్తులను రికార్డులతో సరిచూసి క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించాలని, సీలింగ్ భూమిని గుర్తించాలని, ప్రభుత్వ భూములను కాపాడాలని తెలిపారు. ప్రస్తుతం వచ్చే దరఖాస్తులను రిజిస్ట్రేషన్, మార్పులు, భూధార్ గుర్తింపు, ఇతర ఆధారాలను పరిశీలించి సీలింగ్, పట్టా, 38-ఈ, ప్రభుత్వ భూములను గుర్తించాలని, ప్రభుత్వ ఆస్తులను కాపాడడంలో సర్వేయర్ల పాత్ర కీలకమైనదని తెలిపారు. పట్టాదారులు తమ భూమి అభివృద్ధి సమయంలో రోడ్లకు కొంత భూమిని కేటాయించాలని, ఈ విషయంపై పట్టాదారులకు వివరించాలని, దరఖాస్తు సమయంలో వివరాలను పూర్తిగా పరిశీలించాలని తెలిపారు. మొదటి విడతలో ఎంపికైన 162 మంది లైసెన్స్ డ్ సర్వేయర్లకు శిక్షణ అందించి, 2వ విడతలో 169 మందికి శిక్షణ అందించడం జరుగుతుందని, సర్వేయర్లు శిక్షణలో చట్టంలోని పూర్తి వివరాలు తెలుసుకోవాలని, తమ విధులను పూర్తి పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వర్తించాలని, అసలైన పట్టాదారులు, ప్రభుత్వ భూములను కాపాడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న పథకాలు

## అర్హులైన గిరిజనులకు అందించాలి

### - జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

మొదటి పేజీ తరువాయి...

మిషన్ భగీరథ, గిరిజన సంక్షేమ, గ్రామీణాభివృద్ధి, వైద్య ఆరోగ్య, అటవీ, విద్య, శిశు సంక్షేమ శాఖల నుండి బ్లాక్ స్థాయి ట్రైనర్లు, పంచాయితీ స్థాయి సిబ్బందిని ఎంపిక చేయాలని తెలిపారు. శిక్షణ పూర్తి అయిన అనంతరం జిల్లాలోని 12 మండలాలలో గల 102 గ్రామాలలో గ్రామసభలు నిర్వహించి, కార్యచరణ రూపొందించాలని, ప్రతి గ్రామంలో నిర్వహించే గ్రామ సభలో గ్రామాలలో పనిచేసే ప్రతి శాఖకు సంబంధించిన సిబ్బంది, స్వయం సహాయక సంఘాల సభ్యులు, గ్రామ పెద్దలు, యువజన సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు పాల్గొనే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రతి గ్రామ సభలో ముఖ్యంగా పంచాయితీ రాజ్, వైద్య ఆరోగ్య, గ్రామీణ అభివృద్ధి, విద్యుత్, విద్యా శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి రమాదేవి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారావు, విద్యుత్ ఎస్. ఈ. శేష రావు, పంచాయతీరాజ్ ఈ. ఈ. కృష్ణ, మిషన్ భగీరథ ఈ. ఈ. సిద్ధిక్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సీతారాం, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ రాజేశ్వర్ జోషి, జిల్లా పరిషత్ ముఖ్యకార్య నిర్వహణ అధికారి లక్ష్మీనారాయణ, పర్యటకశాఖ అధికారి అశోక్, మాస్టర్ ట్రైనర్లు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## లాభాల వాటా 40 శాతం వెంటనే ఇవ్వాలి

**శ్రీరాంపూర్, ఆగస్టు 19, సూర్య మేజర్ న్యూస్**

24-25-సంవత్సరపు లాభాల వాటా. 40% వెంటనే ఇవ్వాలని, డిస్మిస్ కార్మికులకు ఒకసారి అవకాశం కల్పించాలని శ్రామిక శక్తి గోదావరిలోయ బొగ్గు గని కార్మిక సంఘం (ఏఐఎఫ్టియు) గౌరవ అధ్యక్షురాలు, అరుణోదయ గౌరవ అధ్యక్షురాలు కా. విమలక్క ఏఐఎఫ్టియు. రాష్ట్ర కార్యదర్శి. ఎం. పోచమల్లు సింగరేణి కంపెనీ చీఫ్ మేనేజింగ్ డైరెక్టర్. హైదరాబాద్. 18-ఆగస్టు-25 రోజున డిమాండ్ల మెమోరాండం ఇవ్వడం జరిగింది. 24-25



సంవత్సరపు సింగరేణి కార్మికులు తమ ప్రాణాలను లెక్కచేయకుండా చెమటను రక్తంగా మార్చి సింగరేణి సంస్థను కాపాడుకోవాలని ఈ దేశానికి వెలుగులు ఇవ్వాలని 8 గంటలు పనిచేస్తూ అధిక ఉత్పత్తి సాధించిన యజమాన్యం ఇప్పటివరకు సాధించిన ఉత్పత్తి వేయని ప్రకటించకపోవడం యజమాన్యం నిర్లక్ష్య వైఖరిని ఖండిస్తూ ఇప్పటికైనా సాధించిన ఉత్పత్తిని ప్రకటిస్తూ. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా. వచ్చినా ఉత్పత్తి ఆదాయం నుండి. 40% ఎదురుచూస్తున్న సింగరేణి కార్మికులకు ఇప్పించాలని ఉత్పత్తిలో భాగస్వామ్యమైన కాంట్రాక్ట్ కార్మికులకు గత సంవత్సరము. ప్రభుత్వము లాభాల వాటాగా 5000 రూపాయలు ఇవ్వడం జరిగింది. 24-25 సంవత్సరం కూడా 10000 రూపాయలు ఇవ్వాలని గత విఆర్ఎస్ ఉద్యోగాలు కొనసాగించాలని పాత పద్ధతిని అమలు చేయాలని మారుపేర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సొంతింటి కల అమలు చేయాలని ఓసిపిలను రద్దుచేసి భూగర్భ గనులను నిర్మించాలని నాలుగు లేబర్ కోడ్ లను రద్దుచేసి 44 కార్మిక చట్టాలను అమలు చేయాలని పెరాక్స్ మీద ఇన్కమ్ ట్యాక్స్ రద్దు చేయాలని వేలం పాట లేకుండా సింగరేణి సంస్థను సింగరేణికే ఇవ్వాలని తదితర కార్మిక సమస్యల పైన మెమోరాండం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు రైతు కూలి సంఘం ప్రధాన కార్యదర్శి వెల్పుల సదానందం, పీడీయస్యు (వి) నాయకులు విజయ్, ఏఐఎఫ్టియు నాయకులు చంద్రగిరి శంకర్ (పిఒడబ్ల్యు), స్త్రీ విముక్తి నాయకురాలు లావణ్య, డిస్మిస్ సంఘాల నాయకురాలు రాజేశ్వరి, లక్ష్మి, రాజేశ్వరి, రాజు తదితరులు పాల్గొనడం జరిగింది.

## వినాయక విగ్రహాలకు అనుమతి తప్పనిసరి

**నస్పూర్, ఆగస్టు 19, సూర్య మేజర్ న్యూస్:**




వినాయక చవితి పండుగ సందర్భంగా, వినాయక విగ్రహాల ఏర్పాటుకు, అనుమతి తప్పనిసరి అని, నస్పూర్ ఎస్సై యు ఉపేందర్ రావు మంగళవారం అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 27న బుధవారం నాడు, వినాయక చవితి పండుగ సందర్భంగా,సి సి సి నస్పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ని మండపాలలో, వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసుకునే వారందరూ, తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని, అలాగే ఆన్లైన్ ద్వారా సంబంధించిన వివరాలను పొందుపరచాలని అన్నారు. అందులోనే, విగ్రహం ఏర్పాటు చేస్తున్న ప్రదేశం, అది ఏ పోలీస్ స్టేషన్ పరిధిలోకి వస్తుంది, విగ్రహం ఎత్తు, విగ్రహం ఏర్పాటు చేస్తున్న మండపం ఎత్తు, కమిటీ సభ్యులు పేర్లు వారి ఫోన్ నెంబర్లు, విగ్రహం ప్రతిష్టించే రోజు, నిమజ్జనం చేసే తేదీ సమయం, ప్రదేశం,. అన్ని వివరాలు అందులో ఉంటాయని అన్నారు. ఆన్లైన్ ద్వారా వివరాలు పొందుపరచలేని సందర్భంలో, దగ్గర్లో ఉన్న పోలీస్ స్టేషన్ ను సంప్రదించాలని అన్నారు. ఎలాంటి అత్యవసర సమయంలోనైనా నస్పూర్ పోలీస్ యంత్రాంగం 24 గంటలు అందుబాటులో ఉంటుందని అన్నారు.

## సుందిల్లా బ్యారేజ్ వద్ద బిఆర్ఎస్ నాయకుల పర్యటన

**జైపూర్, ఆగస్టు 19:సూర్య మేజర్ న్యూస్**

జైపూర్ మండలంలోని సుందిల్లా బ్యారేజ్ను చెన్నూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు మంగళవారం సందర్శించారు. మాజీ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ మరియు జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు బాల్క సుమన్ ఆదేశాల మేరకు ఈ పర్యటన నిర్వహించారు.బ్యారేజ్ కూలిందని సోషల్ మీడియాలో, గ్లోబల్ స్థాయిలో జరుగుతున్న ప్రచారం వాస్తవం కాదని, కేవలం వట్టి దుష్ప్రచారమేనని వారు స్పష్టం చేశారు. "గోదావరి తెలంగాణ జీవనది. 74 గేట్లను ఎత్తి పక్క రాష్ట్రాలకు నీటిని తరలిస్తూ, సముద్రంలోకి వదిలేస్తున్న ప్రభుత్వం మాత్రం తెలంగాణ రైతులకు నీటిని నిరాకరిస్తోంది. ఇది స్పష్టమైన రైతు వ్యతిరేక ధోరణి" అని వారు విమర్శించారు.ప్రాజెక్టు సురక్షితంగానే ఉందని చెబుతూ,ప్రభుత్వం వెంటనే గోదావరి నీటిని నిల్వ చేసి రాష్ట్ర రైతులకు అందించే చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రాజా రమేష్, జైపూర్ మండల బిఆర్ఎస్ నాయకులు రిక్కుల మధుకర్ రెడ్డి,మేడి తిరుపతి,అన్నె సమ్మయ్య,సురేందర్ రెడ్డి,లింగస్వామి,సుజిత్ రావ్,శేఖర్ తదితర నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజలకు అందుబాటులో అధికార యంత్రాంగం .. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మందమర్రి,సూర్య మేజర్ న్యూస్ :**

వారం రోజుల నుండి జిల్లాలో కురుస్తున్న వర్షాల నేపథ్యంలో ప్రజలకు తక్షణ సహాయం అందించేందుకు అధికార యంత్రాంగం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని మందమర్రి మండలం అందుగులపేట గ్రామంలోని వాగు, కల్వర్టు ప్రాంతాలను మండల తహసిల్దార్ సతీష్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వరద పరిస్థితులలో ప్రజలకు తక్షణ సహాయం అందించేందుకు సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో కంట్రోల్ రూమ్ 08736-250501 నంబర్ ఏర్పాటు చేసి 24 గంటలు అందుబాటులో ఉంటూ తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అందుగులపేట గ్రామంలో వర్షాల కారణంగా దెబ్బతిన్న కల్వర్టు పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పట్టణ ప్రాంతాలలో మురుగు కాలువలు, రహదారులను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని, వాగులలో వరద ఉధృతిని తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. మురుగునీటి కారణంగా



దోమల వృద్ధిని అరికట్టేందుకు నీటి నిలువలను ఎప్పటికప్పుడు తొలగించాలని, బ్లీచింగ్, ఆయిల్ బాల్స్ పిచికారి చేసి దోమల వృద్ధిని నిరోధించాలని, సీజనల్ వ్యాధులు అరికట్టేందుకు తీసుకోవలసిన చర్యలపై ప్రజలకు వివరించాలని తెలిపారు. తాగునీటి కారణంగా వ్యాప్తి చెందే వ్యాధులను నియంత్రించేందుకు క్లోరినేషన్ చేయాలని, కాచి చల్లార్చి వడపోసిన నీటిని తాగే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని, పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. భారీ వర్షాల కారణంగా వాగులు, నది, చెరువులలో వర్షపు నీరు అధికంగా ఉన్నందున చేపల వేటకు వెళ్లకూడదని, వరద పరిస్థితులలో పాటించవలసిన జాగ్రత్తలపై ప్రజలకు టామ్ టామ్ ద్వారా అవగాహన కల్పించాలని తెలిపారు. మీడియా ప్రతినిధులు ప్రజలలో నెలకొన్న ఆందోళన తొలగించే విధంగా వాస్తవ కథనాలను తెలియజేయాలని తెలిపారు. జిల్లాలో మరో 24 గంటలు వర్ష సూచన ఉందని, జిల్లాలో దెబ్బతిన్న నివాస గృహాల వివరాలతో నివేదిక రూపొందించి ప్రభుత్వానికి అందించడం జరిగిందని, పొలాల్లో ఉన్న వరద నీరు తగ్గిన తర్వాత పంట నష్టాన్ని అంచనా వేసి నివేదిక అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వాగులు, నది వద్దకు ఎవరు వెళ్లకుండా బందోబస్తు చర్యలు చేపడుతున్నామని, లోతట్టు, వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడం జరుగుతుందని తెలిపారు. అత్యవసర సేవలు అందించేందుకు 90 మంది సభ్యులతో కూడిన 3 ఎస్. డి. ఆర్. ఎఫ్. బృందాలు, రక్షణ పరికరాలతో సిద్ధంగా ఉన్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దాడి చేసి ఇంట్లో నుంచి వెళ్లగొట్టి భూమిని లాక్కుంటున్నారు



**కాసిపేట, ఆగస్టు 19, సూర్య మేజర్ న్యూస్ :**

నా భర్త భూమి నాది కాదు అంటున్నారని, నాకే సంబంధం లేదని తప్పుగా ప్రచారం చేస్తున్నారని, నాపై దాడి చేసి ఇంట్లో నుంచి వెళ్లగొట్టి భూమిని లాక్కుంటున్నారని, నాకు న్యాయం చేయాలని జనువ మల్లమ్మ అనే వృద్ధురాలు ఆవేదన వ్యక్తం చేసింది. మంగళవారం కాసిపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వృద్ధురాలు జనువ మల్లమ్మ తన కుటుంబ సభ్యులు, స్థానికులతో కలిసి తన ఆవేదన వ్యక్తం చేసింది. వృద్ధురాలు మాట్లాడుతూ కాసిపేట గ్రామ పంచాయతీ శివారులోని 213 సర్వే నెంబర్ లో గల రెండు ఎకరాల భూమి తన భర్త భూమయ్య పేరు ఉండగా భర్త చనిపోవడంతో కొడుకు జనువ రాంచందర్ పేరుపై పత్రాలు చేసుకున్నారన్నారు. కొడుకు చనిపోవడంతో కోడలు జనువ అల్లిక నాపై దాడి చేసి నా ఇంట్లో నుంచి వెళ్లగొట్టిందన్నారు. వృద్ధురాలైన నన్ను కనీసం పట్టించుకోవడంలేదని, ఇంట్లోకి రానిస్త లేదని కన్నీరు మున్నీరయ్యారు. నా భర్త భూమి నాకు హక్కు ఉందని, కానీ కోడలు కొంత మందితో కలిసి నన్ను కొట్టి నా ఇంట్లోకి రానిస్తలేదన్నారు. మా భూమిని వేరే వాళ్ళతో కలిసి మొత్తం తీసుకోవాలని చూస్తుందని, భూమి మొత్తం తీసుకుంటే నేను ఎలా జీవించాలని ఆవేదన వ్యక్తం చేసింది. లంక లక్ష్మణ్, కుర్ర నర్సయ్య అనే గ్రామ పెద్ద మనుషులు నా తరుపున న్యాయం కోసం ఎవరు మాట్లాడినా వారిపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారన్నారు. నన్ను ఎవరూ పట్టించుకోవడం లేదని, నాకు జీవన ఆధారం లేదని, దీని కారణంగా నా భర్తకు సంబంధించిన భూమి విషయంలో సీనియర్ సిటీజన్ యాక్ట్ ప్రకారం నాకు న్యాయం చేయాలని వేడుకుంది. ఈ సమావేశంలో కూతురు గౌరి భాగ్య లక్ష్మి,గొడిసెల బాలయ్య, నిచ్చకోల పోషం తదితరులు పాల్గొన్నారు.

## నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుంది

**బేల, ఆగస్టు 19, సూర్య మేజర్ న్యూస్ :**

మండలంలోని పెన్ గంగా నది పరివాహక గ్రామలైన సాంగిడి, బెదోడా,గూడ,ఖోగ్దూర్,మంగ్ రూడ్ గ్రామాల్లో పెనుగంగ వరద మూలంగా రైతుల పంట పొలాలు వేల ఎకరాల్లో మునగడంతో మండల మాజీ జడ్పీటీసీ రాందాస్ నాక్లే కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి మంగళవారం రైతుల పంటపొలాలను పరిశీలించారు.ఎంత మేరకు నష్టం జరిగిందో అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మాజీ జడ్పీటీసీ రాందాస్ నాక్లే మాట్లాడుతూ రైతులెవరు ఆందోళన చెందవద్దని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పంట నష్ట పరిహారం అందేలా చూస్తాం అని భరోసా ఇచ్చారు. నాయకులు మార్కెట్ వైస్ చైర్మన్ విలాస్ పటేల్, మడవి చంద్రకాంత్, కన్నె రాజు, కరీం రైతులు తదితరులు ఉన్నారు.



## 3వ ట్రాక్ లైన్ లోకో ట్రయల్ రన్ ను పరిశీలించిన దక్షిణ మధ్య రైల్వే ఎలక్ట్రికల్ చీఫ్ ఇంజనీర్ బ్రిజ్ మోహన్ మీనా

**బెల్లంపల్లి, ఆగస్టు 19, సూర్య మేజర్ న్యూస్:**

బల్లార్ష - బెల్లంపల్లి సెక్షన్ల మధ్య నూతనంగా నిర్మించిన 3వ రైల్వే లైన్ పై ఎలక్ట్రికల్ లోకో ట్రయల్ రన్ ను మంగళవారం నిర్వహించారు. ఈ ట్రయల్ రన్ ను దక్షిణ మధ్య రైల్వే ఎలక్ట్రికల్ చీఫ్ ఇంజనీర్ బ్రిజ్ మోహన్ మీనా పరిశీలించారు. బెల్లంపల్లి నుంచి రేచిని ల మధ్య 10 కిలో మీటర్ల మేర ట్రాక్ లైన్, విద్యుదీకరణ పనులు పూర్తయినందున లోకో ట్రయల్ రన్ నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. ఈనెల 25న సీ ఆర్ ఎస్ పరిశీలన తర్వాత 3వ ట్రాక్




లైన్ మీదుగా రైళ్ల రాకపోకలు జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమం లోరైల్వే సీ ఈ డీ ఈ నందీశ్వర రావు, ఈ సీ ఎలక్ట్రికల్ సీ హెచ్ ఎస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బుద్ధ భగవాన్ మార్గాన్ని బాగా ప్రచారం చేయాలి

**- భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహల్కర్**

**వాంకిడి ఆగస్టు 19,సూర్య మేజర్ న్యూస్ :**బుద్ధ భగవానుడి పంచశీల మార్గం ప్రతి ఒక్కరికి చేరేలా, ప్రజలు జీవిత సత్యాన్ని తెలుసుకొని అభివృద్ధి సాధించేలా బాగా ప్రచారం జరగాలని భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహల్కర్ అన్నారు.మంగళవారం మండల కేంద్రంలోని బుద్ధ విహార్లో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఘన సన్మాన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఇటీవల రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో 15 నుండి 18 వరకు జరిగిన బౌద్ధ ఆచార్య దమ్మ ప్రచారక్ శిక్షణలో పాల్గొని వాంకిడి తిరిగి వచ్చిన జిల్లా అధ్యక్షులు అశోక్ మహల్కర్, బౌద్ధ ఉపాసకులు పాండురంగ జాడే, సమాజా అధ్యక్షులు శ్యామ్ రావు లహుజి దుర్గేలకు ఘనంగా సన్మానించారు.అశోక్ మహల్కర్ మాట్లాడుతూ ప్రతి మనిషిలో పంచశీల విలువలు లోపించడం వల్లే అణగారిన వర్గాలు కష్టనమస్యలతో జీవనం గడుపుతున్నాయని వ్యాఖ్యానించారు.ఈ కార్యక్రమంలో భారతీయ బౌద్ధ మహాసభ గౌరవ అధ్యక్షులు జయరాం ఉప్రే మాట్లాడుతూ విద్యావంతులు బౌద్ధ సెమినార్లకు హాజరై సమాజాన్ని మంచి మార్గం వైపు నడిపించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షులు దుర్గం దుర్గాజి మాట్లాడుతూ అంబేద్కర్ చూపిన మార్గంలో యువత ముందుకు రావాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం మండల సంయుక్త కార్యదర్శి రోషన్ ఉప్రే, కార్యదర్శి రామ్టెకే ప్రతాప్, మాలి సంక్షేమ సంఘం నాయకులు నానాజీ, బౌద్ధ సంఘం నాయకులు దుర్గం మనోజ్, భీమ్రావు, అన్నారావు, శంకర్ తదితరులు పాల్గొన్నారు



# వ్యాధుల కాలం... పిల్లలు జాగ్రత్త..!



### - కంటికి రెప్పలా కాపాడుకోవాల్సిందే - రోగనిరోధక శక్తిపై తీవ్ర ప్రభావం
### - నిరంతరం అప్రమత్తత అవసరం



**లక్షెట్టిపేట, ఆగస్టు 19, సూర్య మేజర్ న్యూస్:**
కాలాలు మారినప్పుడు ఏర్పడే వాతావరణం అనేక మార్పులకు కారణమవుతుంది.. ఇలాంటి సీజన్లో ఎక్కువగా అనారోగ్యం పాలయ్యే అవకాశాలున్నాయి.. ఎండాకాలం పోయి వర్షాలు పడేసమయంలో జలుబు, దగ్గు, జ్వరంలాంటి సీజనల్ వ్యాధుల వ్యాప్తి జరుగుతుంది.. చిన్న పిల్లలైతే మరీ త్వరగా జబ్బుల బారిన పడే ఛాన్స్ ఎక్కువే.. పిల్లలకు రోగ నిరోధకశక్తి తక్కువగా ఉండటమే ఇందు. కు కారణం. ఇంట్లో పెద్దవారికి జలుబు, జ్వరాలు వచ్చినా పిల్లలకు వేగంగా వ్యాపిస్తాయి. వాగులలో, చెరువులలో నీళ్లుకొత్తగా చేరడంతో అనేక సమస్యలకు కారణంగా మారుతోంది.. నీళ్లతోపాటు బాక్టీరియా, వైరస్లు, ప్రోటోజోవన్లు మానవ శరీరంలో దూరి వ్యాధుల వ్యాప్తికి కారణమవుతాయి. ఇలాంటి సమయంలో తల్లిదండ్రులు తమ పిల్లలను కంటికి రెప్పలా కాపాడుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.. సీజనల్ వ్యాధుల కాలం కావడంతో జాగ్రత్తలు చెబుతున్నారు..

### చిన్నారుల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి..

నవజాత శిశువులు, పిల్లలు ఎక్కువగా వానలు పడే సమయంలో అనారోగ్యానికి గురతారు. శిశువులు చాలా సున్ని తంగా ఉంటారు. వారిలో రోగ నిరోధకశక్తి అప్పుడపుడే బలపడుతూ ఉంటుంది. అదే సమయంలో అంటు వ్యాధులు దాడి చేస్తే ఇబ్బందులపాలు అవుతూ ఉంటారు. పసివారికి మాటలు వచ్చేంత వరకూ వారికి ఏకష్టం వచ్చినా ఏడవటం తప్ప ఏమీ తెలియదు. కడుపులో నొప్పి వచ్చి ఏడవవచ్చు లేదా ఆకలితో ఏడవవచ్చు. ఇలా ముందుగా ఎందుకు ఏడుస్తున్నాడో తెలుసుకోవాలి. పసిపిల్లలను పెంచే తల్లిదండ్రులకు అవగాహన కలిగి ఉండాలి. తల్లిదండ్రులు ప్రతిక్షణం అప్రమత్తంగా ఉండాలి.

### - పిల్లల్లో కలిగే సమస్యలు.....
### కడుపునొప్పి:...

నెలల వయసులో సాధారణంగా వచ్చే జబ్బు కడుపునొప్పి అందుకే పిల్లలు ఊరికే ఏడుస్తూ ఉంటారు. బయటి పాలు పట్టడం ద్వారా పిల్లలకు ఎక్కువగా కడుపునొప్పి వస్తుంది. బాటిల్ పీకలు ఐ సరిగా కడగకపోవడం వల్ల పాలు విరిగి పోయాక శుభ్రపరచక పోవడం వల్ల ఎక్కువగా కడుపు నొప్పి వస్తుంది. పిల్లలకు ఆహారం అరగక కూడా ఈ సమస్య రావచ్చు. పిల్లలకు ఎక్కువగా పాలు పట్టినా కడుపునొప్పి వస్తుంది. పిల్లలకు పాలు తాగించిన తరువాత భుజం మీద వేసుకుని వీపు మీద పై తడుతూ కాసేపు ఉంచాలి. పాలు అరగక పోయినా, పాలు ఎక్కువైనా సమస్యలు అనేకం వస్తాయి.

### జలుబు, దగ్గు....

వానల్లో తడిచే పిల్లలకు జలుబు దగ్గులు త్వరగా వస్తాయి. వానల వల్ల ఇల్లంతా తడిగా అవటం వల్ల కూడా ఇన్ఫెక్షన్ వస్తుంటాయి. ఎలర్జీ, ఫ్లూ, ఆస్మా వంటి అనేక సమస్యలు పిల్లలను త్వరగా ప్రభావితం చేస్తాయి. జలుబు మొదలైన జ్వరాలు ముక్కులు కారడం, శ్వాస ఆడకపోవడం, దగ్గు రావడంవంటి సమస్యలు మొదలవుతాయి. పిల్లలకు శ్వాస ఆడక పోయేంత జలుబు వచ్చిందంటే ఖచ్చితంగా డాక్టర్ ను సంప్రదించాలి. ఊపిరాడని దగ్గు కూడా చాలా ప్రమాదకరం. జలుబు దగ్గు ఎక్కువై ఊపిరితిత్తులకు సోకే అవకాశం ఉంటుంది.

వాంతులు, విరేచనాలు :

పసిపిల్లల్లో సాధారణంగా కనిపించే సమస్యలివి. తాగిన పాలు కక్కుతూనే ఉంటారు. పిల్లలకు పాలు తాగించేటపుడు తల ఎత్తుగా ఉండాలి. లేదంటే లోపలికి వెళ్లాల్సిన పాలు బయటికే వస్తాయి. లేదంటే లోపల ఏదైనా సమస్యలున్నపుడు సైతం వాంతులు అయే అవకాశం ఉంటుంది. వాంతులు చేసుకోవడం సాధారణ సమస్య అయినప్పటికీ ఎక్కువసార్లు వాంతులు అయితే పిల్లలు నీరసించి పోతారు. విరేచనాలు కూడా పిల్లల్లో వచ్చే సాధారణ సమస్య ఆహారం అరగక పోయినా, కొత్త ఆహారమైనా పిల్లల్లో విరేచనాలు మొదలవుతాయి. కొన్ని సార్లు సెరిలాక్ వంటి ఉగ్గులు కూడా పిల్లల్లో విరోచనాలకు కారణం అవుతాయి. కొత్త ఆహారాన్ని అలవాటు చేసేటపుడు వాటిని తల్లిదండ్రులు

### గమనిస్తుండాలి....

గోధుమలతో తయారయే ఆహారం కొంత మందికి పడక విరేచనాలు వస్తాయి. ఇన్ఫెక్షన్ల వలన కూడా విరేచనాలు సంభవిస్తాయి. దీని వలన పిల్లలు డీహైడ్రేషన్ కు గురవుతారు.

### జ్వరం...

పిల్లల్లో శరీరం వేడెక్కడం సర్వసాధారణం. అయినప్పటికీ చాలా జాగ్రత్తగా ఉండాలి. అదే జ్వరం ఎక్కువగా వచ్చి నప్పుడు పిల్లల్లో ఆ వేడి తట్టుకోలేక ఫిట్స్ వచ్చే అవకాశం ఉంటుంది. కొద్దిగా జ్వరం అనిపించగానే తడి వస్త్రం తో పిల్లల ఒళ్లంతా తుడవాలి. ఆ తరవాత వెంటనే డాక్టరు వద్దకు తీసుకు వెళ్లాలి. డాక్టరు పర్యవేక్షణలో తగిన మందుల్ని వాడాలి.

### కళ్ళు, చెవుల సమస్యలు...

కళ్లల్లో పుసులు కారడం, చెవుల నుంచి రసి కారడం వంటి సమస్యలు పిల్లల్ని బాధిస్తాయి. పిల్లలకు శుభ్రంగా స్నానం చేయించి బట్టలు వేయడమే కాకుండా పక్క బట్టలు కూడా పరిశుభ్రంగా ఉండాలి. కళ్ళలో ముక్కుల్లో, చెవుల్లో కొంత మంది నూనెలు వేస్తుంటారు. అలాంటి పనులు చేయకూడదు. కళ్లు అంటుకుంటున్నా చెవుల్లో నుంచి ద్రవాలు కారుతున్నా వెంటనే డాక్టర్ ను సంప్రదించాలి.

### చర్మ సమస్యలు...

పిల్లలకు ఇటీవల డ్రైవర్లు వాడుతున్నందున అనేక చర్మ సమస్యలు, ఎలర్జీలు వస్తున్నాయి. వారు మూత్రం పోసిన వెంటనే తడి బట్టలు మార్చి పొడి బట్టలు వేయడం చేయాలి. మల విసర్జన తర్వాత కూడా శుభ్రంగా కడిగి మళ్లీ బట్టలు తొడగాలి. ఎప్పటికప్పుడు పొడిగా ఉంచితే ఎక్కువ సమస్యలు రావు. తల్లి దండ్రులు తమ పిల్లల్ని పెంచేటపుడు సరైన జాగ్రత్తలు తీసుకుంటే అనేక జబ్బులు రాకుండా కాపాడుకోవచ్చు. ఒకవేళ వచ్చినా తీవ్రతరం కాకుండా చూసుకోవచ్చు. ఏదైనా సమస్య అనిపించినపుడు సొంతంగా వైద్యం చేయకుండా డాక్టర్ ను సంప్రదిస్తే మంచి ఫలితం ఉంటుంది. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఇల్లు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి.

### కాచి చల్లార్చిన నీరు మంచిది..

నీటి కలుషితం వల్ల వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశాలు ఎక్కువగా ఉండడం తో కాచి చల్లార్చిన నీటిని తాగడం ఎంతో మంచిది. కులాయిల ద్వారా స్వచ్ఛమైన నీటినే ఇస్తున్నప్పటికీ ఎక్కడో ఓ చోట నీరు తెలియకుండానే కలుషితమై పోతుంటాయి. ఈ వానా కాలంలో ఈగలు, దోమలు కూడా ఎక్కువగా సంతానోత్పత్తి చేస్తుంటాయి. ఫలితంగా జబ్బులున్న బాక్టీరియాలను మోసుకొచ్చి మనుషులను వ్యాధిగ్రస్తులను చేస్తుంటాయి. కాచి చల్లార్చిన నీరు తాగడం వల్ల కొంతవరకు వ్యాధులను నియంత్రించే అవకాశాలున్నాయి.

### తల్లిదండ్రులదే పూర్తి బాధ్యత

**- డాక్టర్ పవన్ కుమార్, పిల్లల వైద్య నిపుణులు, లక్షెట్టిపేట.**

వానకాలంలో పిల్లలు ఎక్కువగా వ్యాధుల బారిన పడే అవకాశాలున్నాయి. సీజనల్ వ్యాధులు వచ్చే కాలం కావడంతో దగ్గు, జలుబు సర్వసాధారణం.



అయితే పిల్లలకు ఇలాంటి వ్యాధుల నుంచి ఉపశమనం కలిగేలా జాగ్రత్తలు తీసుకోవాలి. వాతావరణంలో మార్పుల వల్ల పెద్ద వారితో పోలిస్తే పిల్లలకు వేగంగా వ్యాధులు సంక్రమిస్తాయి. రోగనిరోధక శక్తి కూడా పిల్లల్లో తక్కువ ఉంటుంది. నిర్లక్ష్యం చేయకుండా సమస్య తీవ్రతను బట్టి వైద్యులను సంప్రదించాలి.


## ఖానాపూర్ నియోజకవర్గం బిఎస్ఎస్పి ఆధ్వర్యంలో డాక్టర్. బి. ర్. అంబేద్కర్ ఇంటర్నేషనల్ అవార్డు గ్రహీతకి సన్మానం.

**కడెం,ఆగస్టు19,సూర్య మేజర్ న్యూస్ :**
కడెం మండల కేంద్రంలో ఖానాపూర్ నియోజకవర్గం బహుజన సమాజ్ వాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఇటీవల మహారాష్ట్రలోని సోలాపూర్‌లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఇంటర్నేషనల్ అవార్డు గ్రహీత అయిన కొత్తపల్లి రాజేశ్వర్‌ని సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఖానాపూర్ బీఎస్పీ నియోజకవర్గ అధ్యక్షులు. కాటం ప్రభాకర్. జోసెఫ్ గంగారాం. అడ్వకేట్ రాజు. నాయకులు బత్తుల వంశీ. మ్యానం గంగాధర్. కుక్కర్కరి. రాజేష్. సామజిక కార్యకర్త ముంజ ప్రసాద్‌లు పాల్గొన్నారు. ఇట్టి సన్మానం చేసిన నాయకులకు కొత్తపల్లి రాజేశ్వర్ ధన్యవాదములు తెలిపారు.



## ఖానాపూర్ లో ఘనంగా ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు

**ఖానాపూర్ ,ఆగస్టు19,సూర్య మేజర్ న్యూస్ :**
ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా ఖానాపూర్ ఫోటోం వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ఫోటో కెమెరా యొక్క పితామహుడు అయినటువంటి లూయిస్ డాగురె చిత్రపటానికి ఘన నివాళు లర్పించి సంఘ సభ్యులు ఫోటోగ్రఫీ దినోత్సవంను ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. అనంతరం ఒకరికొకరు స్వీట్లు తినిపించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా ప్రధాన కార్యదర్శి , ఇసారపు నవీన్, మాజీ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస కృష్ణ స్వామి, ఖానాపూర్ అసోసియేషన్ మండల అధ్యక్షులు గుగ్గిల్ల ఎల్లయ్య, ఉపాధ్యక్షుడు పెద్ధి నర్సయ్య, మాజీ అధ్యక్షులు ఎలిగేటి మల్లేష్, రాజు,లవ కుమార్,నవీన్,మహేష్, మణికంఠ, సాయి సతీష్ పాల్గొన్నారు.



## యువతను మోసం చేసిన కాంగ్రెస్ సర్కార్

### - రాజీవ్ యువ వికాసం స్కీమున్ వెంటనే అమలు చేయాలి



**బెల్లంపల్లి, ఆగస్టు 19, సూర్య మేజర్ న్యూస్:**
బెల్లంపల్లి తాసిల్దార్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా రాజీవ్ యువ వికాసం పథకాన్ని అమలు చేయాలని డిప్యూటీ తాసిల్దార్ కు వినతిపత్రం అందజేయడం జరిగింది. అనంతరం ఎంసీపీఐయు పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ తుంగలో తొక్కుతుందని రాజీవ్ వికాసం పేరిట యువతను మోసం చేసిందని ఇదిగో ఇస్తాము అదిగో ఇస్తామని కాలయాపన చేసి యువతకు మాయమాటలు చెప్పి ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోమని ఆన్లైన్లో ఒక్కొకరు 100,నుండి, 150 రూపాయల వరకు పెట్టుకున్నా కూడా ప్రయోజనం లేకుండా పోయిందని అలా తెలంగాణ మొత్తంలో కొన్ని కోట్ల రూపాయలు యువత వృధా ఖర్చు చేసిందని 50 వేల నుండి ఐదు లక్షల వరకు లోన్లు ఇస్తామని ప్రగల్భాలు పలికిన కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్కసారిగా చేతులెత్తేయడం అనేది సిగ్గుచేటని, ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా రాజీవ్ యువ వికాసం స్కీమును మళ్లీ అమల్లోకి తేవాలని ఒకవేళ రాజీవ్ యువ వికాసం ను అమల్లోకి తేకుంటే యువతను పోగు చేసి మంచిర్యాల జిల్లాలోని యువకులతో అనేక ఉద్యమాలు చేస్తామని ఈ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాం అని అన్నారు.

## ఆర్థిక సహాయం అందచేసిన మంత్రి జూపల్లి కృష్ణారావు

**ఆదిలాబాద్ (జైనథ్)సూర్య మేజర్ న్యూస్**

ఆదిలాబాద్ జిల్లా జైనాథ్ మండలం, లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన లాండే దత్తు, తండి లక్ష్మణ్ 27.05.2025న భోరాజ్ మండలంలోని తరోడా వంతెనను దాటడానికి ప్రయత్నిస్తుండగా, అనుకోకుండా వచ్చిన తీవ్రమైన నీటి ప్రవాహానికి కొట్టుకుపోయి దుర్మరణం చెందారు.ఈ విషాద సంఘటనపై ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ నివేదికను ప్రభుత్వానికి సమర్పించారు. ప్రభుత్వం ఈ అంశాన్ని సవివరంగా పరిశీలించి, రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయ నిధి (సిఎంఆర్ఎఫ్) నుండి బాధితుడి భార్య ఎల్. జ్యోతి కి రూ.5,00,000/- (ఐదు లక్షల రూపాయలు) ఆర్థిక సహాయంగా మంజూరు చేసిన చెక్కును ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు అందజేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం, బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ఈ ఆర్థిక సహాయం వారి జీవితంలో కొంత ఉపశమనాన్ని కలిగించాలని ఆకాంక్షించారు



## పాఠశాలలలో విద్యార్థుల హాజరుపై ప్రతి రోజు పర్యవేక్షించాలి

### - జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), జిల్లా ఇన్చార్జి విద్యాధికారి దీపక్ తివారి

**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థుల హాజరుపై ఉపాధ్యాయులు, మండల విద్యాధికారులు, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ప్రతి రోజు పర్యవేక్షించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), జిల్లా ఇన్చార్జి విద్యాధికారి దీపక్ తివారి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో పాఠశాలలలో విద్యార్థుల హాజరుపై మండల విద్యాధికారులు, పాఠశాలల సముదాయాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులతో పాఠశాలల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్, జిల్లా ఇన్చార్జి విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ పాఠశాలల హాజరుపై అధికారులు ప్రతి రోజు పర్యవేక్షించాలని, పాఠశాలలలో విద్యార్థుల హాజరు శాతం పెంపొందించే విధంగా చర్యలు తీసుకోవాలని



తెలిపారు. ప్రభుత్వం అన్ని ప్రభుత్వ పాఠశాలలలో సకల సదుపాయాలు కల్పించి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ నేపథ్యంలో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందాలంటే ఉపాధ్యాయులు విధుల పట్ల సమయపాలన పాటించాలని, ఫేస్ రిజిస్ట్రేషన్ సిస్టం ప్రకారం నమోదు చేసుకోవాలని, సెలవుపై వెళ్లే ఉపాధ్యాయులు ముందుగా అనుమతి పొందాలని తెలిపారు. పాఠశాలలకు విద్యార్థులు గైర్హాజరు కావడానికి గల కారణాలను తెలుసుకొని, విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి విద్యార్థులు తిరిగి పాఠశాలకు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పోషక విలువలు కలిగిన ఆహారాన్ని మెనూ ప్రకారం సకాలంలో అందించాలని తెలిపారు. వర్షాలు కురుస్తున్నందున పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండే విధంగా మండల విద్యాధికారులు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని, వ్యక్తిగత పరిశుభ్రత పై విద్యార్థులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వరద ప్రభావిత ప్రాంతాలని పరిశీలించిన మంత్రి జూపల్లి కృష్ణారావు







**ఆదిలాబాద్, ఆగస్టు19 మేజర్ న్యూస్**

ఆదిలాబాద్ జిల్లాలో భారీ వర ప్రభావిత ప్రాంతాల క్షేత్రపర్యటన సమీక్ష కార్యక్రమానికి విచ్చేసిన జూపల్లి కృష్ణారావు మంగళవారం పెన్ గంగ గెస్ట్ హౌస్ కు వచ్చిన సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా పూల మొక్క అందించి స్వాగతం పలికిన అనంతరం పోలీస్ గౌరవ వందనం స్వీకరించి వరద నష్టం పై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆదిలాబాద్ జిల్లా జైనాథ్ మండలం, లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన లాండే దత్తు, లక్ష్మణ్ , 27.05.2025న భోరాజ్ మండలంలోని తరోడా వంతెనను దాటడానికి ప్రయత్నిస్తుండగా, అనుకోకుండా వచ్చిన తీవ్రమైన నీటి ప్రవాహానికి కొట్టుకుపోయి దుర్మరణం చెందారు. రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి బాధితుడి భార్యఎల్. జ్యోతికి రూ.5,00,000/- (ఐదు లక్షల రూపాయలు) ఆర్థిక సహాయంగా మంజూరు చేసిన చెక్కును ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు మంగళవారం అందజేశారు .జిల్లా కేంద్రంలోని శాంతి నగర్లో వర్షా ప్రభావానికి ఇళ్లు కూలిపోవడం తో జిల్లా ఇంచార్జి మంత్రి 4000 వేల రూపాయల నగదు ను అందించి , కిరాణ సరుకులు అందించాలని అధికారులకు సూచించారు.భారీ వర్షాలు, వరదల కారణంగా వాటిల్లిన నష్టాన్ని అంచనా వేసి నివేదిక ఇవ్వాలని ఉమ్మడి ఆదిలాబాద్ ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు అధికారులను ఆదేశించారు.ప్రస్తుత వర్షాలు, వరదల వల్ల జరిగిన నష్టం, సహాయక చర్యలపై పెన్ గంగా గెస్ట్ హౌజ్లో మంత్రి జూపల్లి జిల్లా స్థాయి సమీక్షించారు. చేపట్టాల్సిన సహాయక చర్యలపై అధికారులకు తగిన సూచనలు చేస్తూ, వరద నష్టంపై శాఖల వారీగా సమగ్రమైన నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ఆ నివేదికను సీఎం



రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి, ఆ మేరకు నిధులు కేటాయించాలని కోరతానని తెలిపారు. ప్రత్యామ్నాయ చర్యల్లో భాగంగా వెంటనే సహాయక చర్యలు చేపట్టాలన్నారు. చెరువులు, కుంటలు, కాల్వలకు గండ్లు పడ్డ చోట యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేపట్టాలని సూచించారు. దెబ్బతిన్న రోడ్లను తక్షణమే మరమ్మతులు చేయాలని, విద్యుత్ సరఫరాలో తలెత్తే సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని చెప్పారు. వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ సమావేశంలో ఎమ్మెల్సీ దండే విఠల్, కలెక్టర్ రాజర్షిషా ఎస్పీ అఖిల్ మహాజన్ ఎమ్మెల్యేలు పాయల శంకర్, అనిల్ జాదవ్, వెడ్మ బొజ్జు, , ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.అనంతరం అంకోలిలో పర్యటించి తంతోలి వాగును, వర్షానికి దెబ్బతిన్న పత్తి పంట ను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, ట్రైనీ కలెక్టర్ సలోని, అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## 186వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు


**బెల్లంపల్లి, ఆగస్టు 19, సూర్య మేజర్ న్యూస్:** బెల్లంపల్లి పట్టణ , మండల అసోసియేషన్ ఆధ్వర్యంలో 186వ ప్రపంచ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం తిలక్ స్టేడియం నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా బెల్లంపల్లి ఎసిపి రవికుమార్,బెల్లంపల్లి వన్ టౌన్ సిఐ శ్రీనివాస్ రావు ముఖ్య అతిదులుగా విచ్చేసి కేక్ కట్ చేసి సభ్యులకు ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు ఆకుల వేణు, ప్రధాన కార్యదర్శి కాంపెల్లి విజయ్, కోశాధికారి మడుపు విక్రమ్, గౌరవ అధ్యక్షులు కుంభాల రాజేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ నస్పూరి సందీప్, జిల్లా బాడీ మెంబర్స్ కాంపెల్లి శంకర్ బాబు, ఆకునూరి రాజకుమార్, సీనియర్ గ్రాఫర్స్ ఉల్లాకుల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.




## విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వం కృషి .. జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి

**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

విద్యారంగ అభివృద్ధి దిశగా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలను సందర్శించి తరగతి గదులు, రిజిస్టర్లు, ప్రయోగశాల, వంటశాల, పారిశుద్ధ్య నిర్వహణ అంశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల సౌకర్యార్థం సకల సదుపాయాలు కల్పించి నిష్ణాతులైన ఉపాధ్యాయులచే నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని, ఆహారం తయారీలో తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యవసర సరుకులను వినియోగించాలని, శుద్ధమైన



త్రాగునీటిని అందించాలని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, వర్చువల్ రియాలిటీ పద్ధతిలో విద్యార్థులకు బోధించాలని తెలిపారు. పాఠశాలలో పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, వర్షాకాలం అయినందున వ్యాధుల వ్యాప్తిని నిరోధించే విధంగా వ్యక్తిగత పరిశుభ్రతపై విద్యార్థులకు వివరించాలని తెలిపారు.. పాఠశాలలో చేయవలసిన మరమ్మత్తులు త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. అనంతరం జనకాపూర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి రిజిస్టర్లు, విద్యార్థుల హాజరు, విద్యా బోధన, మధ్యాహ్న భోజనం అంశాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఆసిఫాబాద్ మున్సిపల్ పరిధిలోని భవిత కేంద్రాన్ని సందర్శించి రికార్డుల పరిశీలన, విద్యార్థుల నమోదు వివరాలతో పాటు నూతనంగా నిర్మిస్తున్న భవిత కేంద్రం నిర్మాణ పనులను పరిశీలించారు. ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు భవిత కేంద్రం ద్వారా విద్యా బోధన చేయడం జరుగుతుందని, ఈ క్రమంలో విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని, నూతన భవన నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల గుర్తింపు నిర్ధారణ శిభిరం ఏర్పాటు





**ఆదిలాబాద్, సూర్య మేజర్ న్యూస్ :**
విద్యాశాఖ తెలంగాణ సమగ్ర శిక్ష హైదరాబాద్, అలింకో ఆధ్వర్యంలో మంగళవారం ఆదిలాబాద్ డివిజన్ పరిధిలోని టీటీడీ కల్యాణ మండపం లో దివ్యాంగుల కొరకు ప్రత్యేకంగా ఉపకరణాలు అందజేయుటకు గాను గుర్తింపు, నిర్ధారణ శిబిరం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాజర్షి షా పాల్గొని పలు కౌంటర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ 4విద్యాశాఖ తెలంగాణ సమగ్ర శిక్ష హైదరాబాద్ అలిమ్ కో అలింకో ఆధ్వర్యంలో మంగళవారం డివిజన్ పరిధిలోని టీటీడీ కల్యాణ మండపంలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ఆన్నారు. ఇదే కార్యక్రమం బుధవారం ఉట్నూరు డివిజన్లో కొమరంభీం కాంప్లెక్స్ వికాసం పాఠశాలలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. దివ్యాంగుల కొరకు ప్రత్యేకంగా ఉపకరణాలు అందజేయుటకు గాను గుర్తింపు నిర్ధారణ శిబిరం ఏర్పాటు చేయనైనదనీ ఈ శిబిరంలో వైద్యులు దివ్యాంగులను పరీక్షించి ఉపకరణాలు అవసరమైన దివ్యాంగులను గుర్తించి వారికి ఉచితంగా ఉప కారణాలను అందజేయడానికి సిఫారసు చేస్తారని ఆన్నారు.ఈ సందర్భంగా పలు కౌంటర్లు రిజిస్ట్రేషన్ ప్రక్రియ, హెచ్ ఐ,ఎంఐ తదితర కౌంటర్లను సందర్శించి నమోదు వివరాలను అడిగి తెలుసుకున్నారు. శిబిరానికి హాజరయ్యే ప్రత్యేక అవసరాలు గల పిల్లలు దివ్యాంగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆన్నారు.ఈ శిబిరానికి ధ్రువపత్రాలయినా ఆధార్ కార్డు జిరాక్స్ కాపీ 2.యూఐడిఐ సర్టిఫికెట్ /సదరం సర్టిఫికెట్ (వైకల్యం 40 శాతం కన్నా ఎక్కువగా ఉండాలి ) 3. ఆదాయ ధ్రువీకరణ పత్రము /రేషన్ కార్డు జిరాక్స్ కాపీ 4.,రెండు పాస్ ఫోటో సైజ్ ఫోటోలు (వైకల్యం ఫోటోలో కనిపించే విధంగా ఉండాలి )5.0-18 సంవత్సరముల వయసుగల దివ్యాంగులు అర్హులు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం

**బెల్లంపల్లి, ఆగస్టు 19, సూర్య మేజర్ న్యూస్ :**
మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘం సర్వసభ్య సమావేశంలో పట్టణ, మండల విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం నూతన అధ్యక్షులుగా అక్కెనపల్లి సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శిగా జన్నం సత్యనారాయణ, కోశాధికారిగా శ్రీరామోజు లక్ష్మణాచారీ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని బెల్లంపల్లి మండల విశ్వబ్రాహ్మణ సంఘం కన్వీనర్ మడుపు రవికుమార్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. వారి ఆధ్వర్యంలో మిగతా కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నామన్నారు. కాగా ఈ నెల 20న సాయంత్రం 4 గంటలకు స్థానిక హనుమాన్ మందిర్ లో నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారోత్సవ మహాసభ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర, జిల్లా,మండల స్థాయి సంఘాల అధ్యక్ష,



కార్యదర్శులు ప్రముఖులు హాజరవుతారన్నారు. కావున ఈ సభకు నియోజకవర్గ విశ్వబ్రాహ్మణ సంఘీయులు, మండల గ్రామాల విశ్వబ్రాహ్మణ కులస్థులు అందరూ పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమం విజయవంతం చేయవలసిందిగా కోరారు.

## గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి - సీఐ వేంకటేశ్వర రావు


**బోథ్,ఆగస్టు 19,సూర్య మేజర్ న్యూస్:** గణేష్ ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని బోథ్ సీఐ వెంకటేశ్వర రావు అన్నారు. మండల కేంద్రంలోని శాధిఖానాలో మంగళవారం గణేష్ ఉత్సవ నిర్వహకులతో సీఐ వెంకటేశ్వర రావు, ఎస్ఐ శ్రీ సాయి లు శాంతి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలను ప్రజలకు ఇబ్బంది లేకుండా ప్రశాంతంగా నిర్వహించుకోవాలని అన్నారు. ప్రతి గణపతి మండపం తప్పనిసరిగా policeportal,tspolice.gov.inలో ఆన్లైన్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని అన్నారు. మండపాల వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని, ప్రతి మండపంలో 24 గంటలు కనీసం ముగ్గురు వాలంటీర్లు ఉండాలని అన్నారు. విద్యుత్ కనెక్షన్లు, లైట్స్ నాణ్యమైన వైర్లు, పరికరాలతో ఏర్పాటు చేయాలన్నారు. రాత్రి 10 గంటల తరువాత మైక్, సౌండ్ సిస్టం వాడరాదని, అధిక శబ్దం కలిగించే డీజేలు, టపాసులు, రంగులు చల్లడం, లక్కీ డ్రాలు, జూదం, బలవంతపు చందాలు నిషేధమని అన్నారు. ఈ కార్యక్రమంలో మండపాల నిర్వాహకులు పాల్గొన్నారు.



### యూరియాను రైతులకు

# పూర్తిస్థాయిలో అందించాలి

**బెల్లంపల్లి, ఆగస్టు 19, సూర్య మేజర్ న్యూస్ :**




మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా వివిధ గ్రామాలలో ఫర్టిలైజర్. డీ.సీ.ఎం.ఎస్.హాక. పి ఎ సి ఎస్. సెంటర్ల ద్వారా రైతులకు ఎరువులను అధిక ధరలకు అమ్ముతున్న డీలర్లపై తనిఖీలు చేపట్టాలి. యూరియా కృత్రిమ కొరత సృష్టించి అధిక ధరలకు అమ్ముతున్న ఎరువుల షాపులను రద్దు చేయాలి. రైతులకు ఎరువులను సబ్సిడీ ద్వారా ఇవ్వకుండా అధికంగా వసూలు చేస్తున్న డీలర్ల లైసెన్స్ రద్దు చేసి కేసులు నమోదు చేయాలి. యూరియా ఎంఆర్ పి 266.5 రూపాయలు ప్రభుత్వం నిర్ణీత రేటు కంటే ఎక్కువ నమ్ముతున్న డీలర్లపై కేసులు నమోదు చేయాలి. యూరియా కొరతను ఆసరాగా చేసుకుని రైతులను నిలువునా దోచుకుంటున్న వ్యవహారంపై వ్యవసాయ అధికారులు దృష్టి పెట్టడం లేదు ప్రభుత్వ నిర్ణీత ధరలకే డీలర్లు అమ్మకాలు చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలి. సబ్సిడీ ద్వారా రైతులకు అందాల్సిన ఎరువులు పక్కదారి పట్టకుండా. దళారుల చేతులలోకి పోకుండా చూడాలి. ఎరువుల దుకాణాలపై వ్యవసాయ అధికారులు దృష్టి పెట్టకపోవడం వల్ల దళారులు ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి రైతులని నిలువునా దోపిడీ చేస్తున్నటువంటి పరిస్థితి గ్రామ. మండల కేంద్రాలలో కొనసాగుతుంది. ఒక్కో యూరియా బస్తా మీద 80 నుండి 100 రూపాయలు వరకు వసూలు చేస్తున్నారు. కానీ రైతులకు బిల్లులు ఇవ్వడం లేదు ఫర్టిలైజర్ షాపులపై అధికారులు నిరంతరం తనిఖీ చేస్తూ ఉండాలని ఫర్టిలైజర్ షాపుల నిర్వాహకులు యూరియా తదితర ఎరువుల కొరత సృష్టించి పేద మధ్య తరగతి రైతులకు అధిక ధరలకు ఎరువులను అమ్ముతున్న వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలి. మారుమూల ప్రాంతాల్లో ఊరుకోక ఎరువుల దుకాణాలు ఏర్పాటు చేసుకొని పేద మధ్య తరగతి రైతుల నడ్డి విరుస్తున్నారు. ఫర్టిలైజర్ దుకాణాలపై అధికారులు తనిఖీ చేస్తూ వారి పైన చర్యలు తీసుకోవాలి. లేని యెడల తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం (ఏఐకేఎస్) మంచిర్యాల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రైతులను ఐక్యం చేసి ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని అన్నారు.

## నస్పూర్ పోలీస్ స్టేషన్ ని సందర్శించిన సీపీ

**నస్పూర్, ఆగస్టు 19, సూర్య మేజర్ న్యూస్:**
సిసిసి నస్పూర్ పోలీస్ స్టేషన్ ను సోమవారం రామగుండం పోలీస్



కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ పరిసరాలను పరిశీలిమచడంతో పాటు, స్టేషన్ భౌగోళిక పరిస్థితులు, సిబ్బంది పనీతీరు, స్టేషన్ పరిధిలో అధికంగా నమోదయ్యే కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ పెండింగ్ కేసులపైన, నేరాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకొన్నారు. రాబోయే గణేష్ నవరాత్రి ఉత్సవాలు సజావుగా జరిగేల చర్యలు చేపట్టాలని సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్, ఏసిపి ఆర్ ప్రకాష్, సీఐ అశోక్ కుమార్, ఎస్ఐ ఉపేందర్ రావు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# వాటర్ షెడ్ పథకంలో జరిగిన అవినీతిపై విచారణ జరిపించాలి

**- అవినీతి డబ్బులను రికవరీ చేయాలి**

**- డివైఎఫ్ఐ, కెవిపిఎస్ సంఘాల ఆధ్వర్యంలో జిల్లా అదనపు కలెక్టర్ కి వినతి**

**ఆసిఫాబాద్ ప్రతినిధి, సూర్య మేజర్ న్యూస్,**
కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ఒక గ్రామపంచాయతీలో వాటర్ షెడ్ పథకంలో దాదాపుగా పది లక్షల రూపాయల మేర అవినీతి జరిగినట్టు ఆరోపణలున్న నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా కోట్లల్లో అవినీతి జరిగి ఉంటుందని ఆరోపణలు, అవినీతిలో పని చేస్తున్న కొంతమంది ఏపీయం, సీసీల భాగస్వామ్యం ఉందని, ఇప్పుడు ఆ ఆక్రమల్లో పాత్ర ఉన్న ఏపియం, సీసీలను వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా జరిగిన అవినీతి సొమ్మున రికవరీ చేయకుండా డిఆర్ డివొ వారికి వత్తాసు పలుకుతూ సస్పెండ్ అయినవారికి మళ్లీ పోస్టింగ్ ఇచ్చారు. ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగవరచిన వారికి ఎలా పోస్టింగులు ఇస్తారని అవినీతికి పాల్పడిన వారి దగ్గర నుంచి డబ్బులు రికవరీ చేయాలని మళ్లీ అవినీతికి పాల్పడిన వారికి పోస్టింగ్లు ఇచ్చిన డి ఆర్ డి వొ పై చర్యలు తీసుకోవాలని, వాటర్ షెడ్ పథకంలో జరిగిన



అవినీతిపై సమగ్ర విచారణ జరిపించాలని ఆ డబ్బులను రికవరీ చేయాలని డివైఎఫ్ఐ కెవిపిఎస్ సంఘాల ఆధ్వర్యంలో జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీ) దీపక్ తివారి కి వినతి పత్రం ఇచ్చారు. వారు స్పందిస్తూ దీనిపైన పూర్తి విచారణ జరిపిస్తాము, డబ్బులని రికవరీ కూడా చేయిస్తామని కొంతమేరకు ఏపియం ల వద్ద నుంచి రికవరీ చేసినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గెడం టీకా నంద్, గొడిసెల కార్తీక్, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం, కేవీపీఎస్ జిల్లా నాయకులు వద్దురి మల్లేష్, పాల్గొన్నారు.

# ప్రజాపిత బ్రహ్మ కుమారీస్ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో ప్రపంచ ఫోటోగ్రఫీ డే

**బెల్లంపల్లి, ఆగస్టు 19, సూర్య మేజర్ న్యూస్ :**

ప్రజాపిత బ్రహ్మ కుమారీస్ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం వారి ఆధ్వర్యంలో ప్రపంచ ఫోటోగ్రఫీ డే ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి పట్టణం నుంచి అనేక ఫోటో గ్రాఫర్స్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లైన్స్ క్లబ్ మహిళ అధ్యక్షురాలు సువర్ణ మరియు బ్రహ్మ కుమారీస్ సంస్థకు చెందిన బీకే పద్మ, కైవల్య పాల్గొని



రాజయోగ మెడిటేషన్ గురించి వివరించారు. అనేకమైనటువంటి ఆలోచనలను నియంత్రించి మనసును ఏవిధంగా ఏకాగ్రం చేసుకోవాలి అని విశేషంగా తెలియపరిచారు. ఫోటోగ్రాఫర్ సంఘం యొక్క అధ్యక్షులు వేణు మరియు అనేక ఫోటో గ్రాఫర్స్ మరియు బ్రహ్మ కుమారిస్ కి సంబంధించిన సభ్యులు పాల్గొన్నారు. ఫోటోగ్రాఫర్ ల అందరికీ బ్రహ్మ కుమారిస్ వారు శాలువాలతో సత్కరించి, ఈశ్వరీయ ప్రసాదాన్ని అందించారు.

# వినాయక మంటపం స్థలం వ్యక్తిగతంగా వినియోగించవద్దు

**- రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య.**

**బెల్లంపల్లి, ఆగస్టు 19, సూర్య మేజర్ న్యూస్ :**

బెల్లంపల్లి పట్టణంలోని బూడిద గడ్డ బస్తిలో కూల్చి వేతకు గురైన వినాయక మంటపం స్థలాన్ని ఎవరు వ్యక్తి గతంగా వినియోగించ వద్దని ఈ స్థలాన్ని బస్తి ప్రజల కోసం మాత్రమే వినియోగించాలని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య తెలిపారు. బెల్లంపల్లి పట్టణంలో వినాయక మంటపం స్థలాన్ని సబ్ కలెక్టర్ మనోజ్, ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యుడు రేణికుంట్ల ప్రవీణ్ తో కలిసి పరిశీలించారు. ప్రభుత్వ స్థలంలో దీన్ని



నిర్మించారని ఇది ఎవరి ఒకరిది కాదని ప్రజలదన్నారు. ఈ విషయంలో రెవెన్యూ, పోలీస్ యంత్రాంగం కలుగ చేసుకోవద్దని అధికారులకు సూసించారు. మంటపం విషయంలో ప్రజలు ఎవరు ఆందోళన చెందవద్దన్నారు.

# బీజేపి నాయకుల అరెస్ట్

**వాంకిడి ఆగస్టు 19 సూర్య మేజర్ న్యూస్ :**

ఇందిరమ్మ ఇల్ల లబ్దిదారుల ఎంపికలో అవకతవకలు జరిగాయనే ఆరోపణలతో బీజేపి నాయకులు మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయ ముట్టడికి పిలుపునివ్వగా మంగళవారం పోలీసులు వారిని అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా బీజేవైయం రాష్ట్ర అధికార ప్రతినిధి ఎలగతి సుచిత్ పోలీస్ స్టేషన్ వద్ద విలేకరులతో మాట్లాడారు. మండలంలో అనేక మంది పేదవారు ఉంటే ఇందిరమ్మ ఇల్ల కమిటీ సబ్యులుగా ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు వారి అనుచరులకే ఇల్లు మంజూరు చేశారని ఆరోపించారు. దీనిపై నిలదీసేందుకు మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయ ముట్టడి కార్యక్రమం చేపట్టగా పోలీసులు ముందస్తు అరెస్టు చేయడం సరికాదన్నారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి పోలీసులు వత్తాసు పలుకుతున్నారని ఆరోపించారు. ఆరెస్ట్ అయిన వారిలో బీజేపి నాయకులు మండోకార్ వికాస్, దుర్గం అక్షయ్, గణేష్, అవినాష్, తదితరులు ఉన్నారు.




# పాలగోరి ప్రాంతాన్ని సందర్శించిన మండలాధికారులు.

**జన్నారం, ఆగస్ట్ 19, సూర్య మేజర్ న్యూస్ :**

కవ్వాల్ రిజర్వ్ ఫారెస్ట్ పరిధిలో గల పాలగోరి ప్రాంతాన్ని మంగళవారం మధ్యాహ్నం మండల అధికారులు సందర్శించారు. ఆదివాసీలు అక్రమంగా



పాలగోరి ప్రాంతంలో ఉన్న అటవీ స్థలంలో గత కొన్ని రోజుల క్రితం గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్నారని సమాచారం మేరకు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆ ప్రాంతాన్ని సందర్శించి ఆదివాసీలతో కౌన్సిలింగ్ నిర్వహించారు. అనుమతులు లేకుండా అడవిలో గుడిసెలు వేసుకొని నివాసం ఉండడం చట్టరీత్య నేరమవుతుందని, సమస్యను ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించుకుంటే మంచిదని ఎమ్మార్వో రాజ మనోహర్ రెడ్డి, ఎంపీడీవో ఉమర్ షరీఫ్ లు అన్నారు. వారి వెంట ఇంధనపెల్లి రేంజ్ ఆఫీసర్ శ్రీధర్ చారి, డిప్యూటీ తహసిల్దార్ రామ్మోహన్, రెవెన్యూ ఇన్స్ పెక్టర్ భానుచందర్ మరియు అటవీ సిబ్బంది పాల్గొన్నారు.

# యుద్ధ ప్రతిపాదిక నా విద్యుత్ పునరుద్ధరణ పనులు.

**తలమడుగు ఆగస్టు 19 సూర్య మేజర్ న్యూస్ :**

గత రెండు మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షానికి అదిలాబాద్ జిల్లా కేంద్రంలోని అధికారులు సమస్య తెలిసిన వెంటనే స్పందించి ఆ సమస్యను పూర్తి చేయడం జరుగుతుంది. జిల్లా కేంద్రంలోని బంగారు కూడా మామిడి కూడా టీచర్స్ కాలనీ హ్యాండీక్యాప్డ్ కాలనీ రిమ్స్ సబ్



స్టేషన్ కైలాస్ నగర్ కాలనీలలో గల సమస్యలపై సమాచారం వచ్చిన వెనువెంటనే గంటల వ్యవధిలోనే ఆ పనులు పూర్తిచేసి యుద్ధ ప్రాతిపదికన ఆ పనులను పునరుద్ధరించారు. కాలనీలలో పలుచోట్ల



విద్యుత్ తీగల పడిపోయి విద్యుత్ స్తంభాలు వంగిపోయి పంట పొలాలలో సైతం ఇదే గతి కావడంతో అధికారులు ఆ స్థలాన్ని పరిశీలించి దానికి సంబంధించిన పనులను విని వెంటనే పూర్తి చేసి ప్రజలకు ఎలాంటి సమస్య లేకుండా చూసుకుంటున్నారు. విద్యుత్ అంతరాయం లో ఏది ఉన్న విద్యుత్కు సంబంధించిన ఏ సమస్య ఉన్న ప్రజలు దాన్ని తాకకుండా సంబంధిత అధికారులకు సమాచారం ఇస్తే విద్యుత్ అధికారులు అక్కడికి వచ్చి సమస్యను తెలు బగ్సుకొని మీకు ఉన్న సమస్యను తీర్చి వెళతారని సూచించారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండల విద్యుత్ శాఖ అధికారి సతీష్ కుమార్ టౌన్ త్రీ విద్యుత్ అధికారి కిరణ్ లు ఉన్నారు.



# నాలకు సరిపడ శాశ్వత కల్వర్టు నిర్మించండి

**- మున్సిపల్ డీఈ కి భాగ్యనగర్ కాలనీ వాసుల వినతి**

**మందమర్రి, ఆగస్టు 19, సూర్య మేజర్ న్యూస్.**

శిలావస్థకు చేరిన కల్వర్టును తొలగించి, వరద నీరు ఇళ్లలోకి చేరకుండా నాలాకు సరిపడ శాశ్వత కల్వర్టు నిర్మాణ పనులను త్వరితగతిన చేపట్టాలని భాగ్యనగర్ కాలనీవాసులు కోరారు. ఈ మేరకు ఆస్తి నష్టం, ప్రాణ నష్టం సంభవించకముందే శిథిలావస్థకు చేరి ప్రమాదకరంగా మారిన కల్వర్టును త్వరితగతిన నిర్మించాలని కోరుతూ మంగళవారం మున్సిపల్ డిఈ సుమతికి భాగ్యనగర్ కాలని వాసులు లిఖితపూర్వకంగా వినతి పత్రం సమర్పించారు. గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ఎగువ నుంచి వర్షపు నీరు రైల్వే స్టేషన్ రోడ్ వైపు ఉధృతంగా ప్రవహించి భాగ్యనగర్ కాలనీ నీట మునిగింది. భాగ్యనగర్ కాలనీకి చెందిన నాలపై తాత్కాలికంగా పైపులతో కల్వర్టు నిర్మించడంతో కల్వర్టు సైజు చిన్నగా ఉండి నాలా పెద్దగా ఉండడంతో నీళ్లు సరిగా బయటికి వెళ్లలేక కల్వర్టు పై నుంచి వర్షపు నీరు ప్రవహిస్తూ కోతకు గురై రాకపోకలకు ప్రమాదకరంగా మారింది. గత మూడు రోజులుగా విస్తారంగా కురుస్తున్న బారి వర్షాలకు కల్వర్టు సమీపంలోని ఇండ్లు నీట మునిగాయి. ఇంటి సామాను తడిచి ఆస్తి నష్టం సంభవించడంతో విషయం తెలుసుకున్న మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాయలింగు వర్షాలకు మునిగిన ఇండ్లను పరిశీలించిన ఆయన వరదకు కారణమైన అట్టి నాలాపై సరిపడ శాశ్వత కల్వర్టును వెంటనే నిర్మిస్తామని కాలనీవాసులకు హామీ ఇచ్చారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎక్సలెన్స్ అవార్డు గ్రహీతకు ఎమ్మెల్యే సన్మానం

**భైంసా టౌన్,ఆగస్ట్ 19,సూర్య మేజర్ న్యూస్**

ముధోల్ నియోజకవర్గ ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ మాట్లాడుతూ సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో 79 వ స్వాతంత్ర సంబరాలలో భాగంగా కుబీర్ గ్రామానికి చెందిన డాక్టర్ సాప పండరి యువత మత్తు పానీయాలకు దూరంగా ఉండాలనిదిలేదా జీవితం చిత్తు అవుతుందని అవగాహన సదస్సులు నిర్వహించడం, వివిధ రకాల పోటీలు పెట్టి బహుమతులు అందించడం, పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు, సామాన్యులకు ఎక్కడ ఎటువంటి సమస్యలు ఎదురైనా వాటిని పరిష్కరించడంలో విశేషమైన కృషి చేస్తున్న డాక్టర్ సాప పందరికీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎక్సలెన్స్ అవార్డు ప్రముఖుల చేత అందుకోవడం సంతోషించదగ్గ విషయమని శాలువాతో ఘనంగా సన్మానించారు. మున్ముందు కూడా ఇలాగే యువతకు మార్గదర్శకంగా, పేదలకు అండగా, తప్పు జరుగుతున్న చోట ప్రశ్నించే గొంతుకగా నిలబడి మరెన్నో అవార్డులు అందుకోవాలని తెలియజేశారు.

# మాటేగాం గ్రామంలో ఉచిత వైద్య శిబిరం

**భైంసా రూరల్,ఆగస్ట్ 19,సూర్య మేజర్ న్యూస్**

భైంసా మండలం మాటేగాం గ్రామంలో ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ స్థాపించి 60 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ వారి ఆధ్వర్యంలో ఉచితంగా వైద్య శిబిరాన్ని ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ సికింద్రాబాద్ డివిజన్ ఐఓపిఎల్ మేనేజర్ మహేష్ మిట్ట ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ నిరుపేదలకు వైద్యం అందించాలనే లక్ష్యంతో కార్యక్రమాన్ని రూపొందించామని ఈ శిబిరంలో 300 మందికి పైగా రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశామని అన్నారు.దేశంలో ఎల్పిజి వంటగ్యాస్ వినియోగదారులు 32 కోట్లు ఉన్నారని,వీరిలో 13 కోట్ల మంది ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ వినియోగదారులు ఉన్నారని పేర్కొన్నారు. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో వినియోగదారులకు ఉత్తమ సేవలు అందించే దిశగా విజయవంతంగా పనిచేస్తున్నామని పేర్కొన్నారు.ఇందులో భాగంగానే గ్రామీణ ప్రాంతంలో పేద ప్రజలకు ఉచిత వైద్యం అందించాలనే లక్ష్యంతో మెగా వైద్య శిబిరం నిర్వహించినట్లు పేర్కొన్నారు.వినియోగదాల భద్రత తమ కర్తవ్యం ఆ దిశగానే కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. వైద్య శిబిరం విజయవంతం కావడానికి సహకరించిన బైంసా డాక్టర్స్ అసోసియేషన్ సభ్యులకు,గ్రామ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బైంసా డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ దామోదర్ రెడ్డి,వైద్యులు డాక్టర్ కాశీనాథ్, డాక్టర్ నగేష్,డాక్టర్ స్నేహ రెడ్డి,డాక్టర్ ముత్యంరెడ్డి, డాక్టర్ రాజారెడ్డి,డాక్టర్ కుమార్ యాదవ్,డాక్టర్ మనోజ్,డాక్టర్ చంద్రశేఖర్ రెడ్డి,డాక్టర్ నమిత,కృప గ్యాస్ సప్లయర్స్ యజమాని వి.సత్యనారాయణ గౌడ్,మాజీ సర్పంచులు లక్ష్మణరావు పటేల్,శ్యామ్ రావు పటేల్,మధుసూదన్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు పండితరావు పటేల్,వీడీసీ చైర్మన్ రాజేశ్వర్ రావు పటేల్,గ్రామస్తులు శేష నారాయణ,న్యాలంవార్ సాయినాథ్, ఆర్.ఎం.పి అసోసియేషన్ తాలూకా అధ్యక్షులు మోహన్,తుకారాం, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



సూర్య www.suryaa.com
బుధవారం 20 ఆగష్టు 2025

## అన్నదాతలకు అపార నష్టం

# ఈసారైనా నష్టపరిహారం అందేనా

**- గత కొన్ని సంవత్సరాలుగా సర్వేకే పరిమితం అవుతున్న అధికారులు**
**- పెట్టిన పెట్టుబడులన్నీ నీటిపాలు అవడంతో కన్నీటి పర్యాంతమవుతున్న రైతులు - స్వర్ణ పరివాహక ప్రాంత పంట చేలలో ఇసుక మెటలు,మట్టి పెట్టడంతో వాటిని తొలగించేందుకు అవస్థలు పడుతున్న అన్నదాతలు**

**సారంగాపూర్, ఆగస్టు 20, సూర్య మేజర్ న్యూస్**

గత కొన్నిరోజులుగా కురుస్తున్న భారీవర్షాలకు స్వర్ణ ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటిమట్టం నిండడంతో నీటిని 6 గేట్ల ద్వారా ఒక్కసారిగా దిగువకు విడుదల చేయడంతో స్వర్ణ పరివాహక ప్రాంతాలలో పంటచేలలో నీరు చేరి అపార




నష్టం చేకూరింది.మండలంలోని మలక్ చించోలి, వంజర్, గోడిసేరా, యాకర్ పల్లి, బోరిగాం తదితర గ్రామాలలో రైతుల చేనులలో పంటలు కొట్టుకపోయి, తీవ్రంగా నష్టపోయారు.పెట్టిన పెట్టుబడులన్నీ నీటి పాలయ్యాయని రైతులు కన్నీటి పర్యంతం అవుతున్నారు. కొంతమంది రైతుల చేనులలో ఇసుక మేటలు, మట్టి పెట్టడంతో వాటిని తొలగించేందుకు నానా అవస్థలు పడుతున్నారు.గత కొన్ని సంవత్సరాలుగా నాయకులు అధికారులు వచ్చి నష్టపరిహారం అందేలాగా చూస్తామని చెప్తున్నారు తప్ప అందించడం లేదని, రైతులు వాపోతున్నారు.ఇటీవలే వరినాట్లు వేశామని అంతలోనే భారీ వర్షాలతో స్వర్ణ ప్రాజెక్టు నుండి నీరు వచ్చి వరినాటు పూర్తిగా కొట్టుకు పోయిందని, రెండు ఎకరాలలో వరి నాటు వేసేందుకు దాదాపు 25 వేల వరకు పెట్టుబడి అయిందని, వరి నాట్లు వేసిన రెండు రోజులకే మొత్తం కొట్టుకుపోయిందని మలక్ చించోలి చెందిన రైతు ఆవేదన వ్యక్తం చేశాడు.ప్రతి సంవత్సరం వరదల సమయంలో వ్యవసాయ అధికారులు వచ్చి సర్వే చేస్తున్నారు కానీ నష్టపరిహారం మాత్రం అందడం లేదని ఇప్పుడైనా అధికారులు నాయకులు స్పందించి సకాలంలో నష్టపరిహారం అందించేలాగా చర్యలు తీసుకోవాలని రైతుల విజ్ఞప్తి చేస్తున్నారు.

## ముఖ్య మంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ

**- ఎమ్మెల్యే అనిల్ జాదవ్**

**బోథ్ ఆగస్టు 20, సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ నివాసంలో మంగళవారం సీఎంఆర్ ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. మండలంలోని వడూరు గ్రామానికి చెందిన ఆడెపురాధ కు రూ, 27,000 లు, బోథ్ మండలానికి చెందిన మేడిచెల్మ గంగా లక్ష్మి కి రూ, 60,000 లు, ఇచ్చోడ మండలంలోని




జల్దా గ్రామానికి చెందిన ముస్లే అరుణ కు రూ, 39,000 లు, కామగిరి గ్రామానికి చెందిన మారోతి కనక కు, రూ, 17,500 లు, గల సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మహేందర్ రెడ్డి, ప్రవీణ్, నందకిషోర్, ఫయాజ్, పోతరెడ్డి మేడిచెల్మ ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

## కుప్టి లో భారీ వర్షాలతో నష్టపోయిన పంట పొలాలను దెబ్బతిన్న ఇడ్లను పరిశీలించిన-ఆడే గజేందర్

**నేరడిగొండ ఆగస్టు 19 సూర్య మేజర్ న్యూస్:**

మండలంలోని కుప్టి గ్రామంలో మంగళవారం బోథ్ నియోజకవర్గ ఇన్చార్జి ఆడే గజేందర్ పర్యటించి పరిశీలించారు. భారీ వర్షాలతో నష్టపోయిన పంట పొలాలను దెబ్బతిన్న ఇళ్లను పరిశీలించి బాధితులకు ధైర్యం కల్పించారు. నష్టపోయిన రైతుల పంట పొలాలను సర్వే ప్రభుత్వం నుంచి ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. దెబ్బతిన్న ఇళ్ల వివరాలు పక్కగా నమోదు చేయాలని అధికారులకు సూచించారు. అదనంగా ఇంద్రమ్మ మహిళను ఇచ్చేటట్లు చూస్తామని హామీ ఇచ్చారు. ఈ పరిశీలన బోత్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు ఆడే వసంతరావు, సీనియర్ నాయకులు ఏలేటి రాజశేఖర్ రెడ్డి, ఆత్మ డైరెక్టర్ కుంట శంకర్, నాయుడు రవి నారాయణ షేక్ అలీ ఎండి సద్దాం జాదావ్ కపిల్,పాల శంకర్,ఇషాక్ రైతులు తదితరులు ఉన్నారు.




# విద్యార్థులకు,ఉపాధ్యాయులకు,బోధన,అభ్యసన సామాగ్రి మేళ నిర్వహించిన

**- ఏం.ఈ.ఓ.**

**కాగజ్‌నగర్, ఆగస్టు 19, సూర్య మేజర్ న్యూస్:**

కాగజ్నగర్ మండలంలోని ప్రాథమిక పాఠశాల సర్ సిల్క్ కాగజ్నగర్ పాఠశాల యందు మండల స్థాయి బోధన అభ్యసన సామాగ్రి (టి ఎల్ ఎం) మేల మండల విద్యాధికారి వాసాల ప్రభాకర్ ఆధ్వర్యంలో మంగళ వారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మండల అభివృద్ధి అధికారి కోట ప్రసాద్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు బోధన అభ్యసన సామాగ్రి ఉపయోగించి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని సూచించారు. మండల



విద్యాధికారి ప్రభాకర్ మాట్లాడుతూ మండలంలోని 91 పాఠశాలల్లోని ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో పాల్గొనగా పదిమంది ఉపాధ్యాయులను ఎంపిక చేసి జిల్లా స్థాయికి పంపించడం జరుగుతుందని జిల్లా స్థాయిలో మంచి టిఎల్ఎం ను ప్రదర్శించి మండలానికి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎఫ్ఏఓ జాడిదేవాజీ, జిల్లా సైన్స్ అధికారి కట్కం మధుకర్ , మండలంలోని కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు సత్యనారాయణ, అనురాధ బాయి, ప్రమీల, వెంకట రాజయ్య, చంద్రశేఖర్, అమరేందర్ రెడ్డి, రవీందర్ మండలంలోని ఉపాధ్యాయులు, సి.ఆర్.పి.ఎస్లు పాల్గొన్నారు.



## ఘనంగా డైరెక్టర్ సత్యనారాయణ రావు కు సన్మానం

**శ్రీరాంపూర్, ఆగస్టు 19, సూర్య మేజర్ న్యూస్:**

డైరెక్టర్ (ఎలక్ట్రికల్ అండ్ మెకానికల్) డి సత్యనారాయణ రావు ఆగస్టు 31వ తేదీన పదవి విరమణ పొందుతున్న సందర్భంగా శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ ఎం శ్రీనివాస్, ఏరియా స్టోర్స్, కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్ ఉద్యోగులు ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ మాట్లాడుతూ, డైరెక్టర్ డి సత్యనారాయణ రావు సింగరేణి సంస్థలో 39 సంవత్సరాల 5 నెలలు సుదీర్ఘ సర్వీసు చేసి, సింగరేణి అభివృద్ధికి ఎంతో కృషి చేశారని, వారు ఆగస్టు నెల 31వ తేదీన పదవీ విరమణ పొందడం జరుగుతుందని అందులో భాగంగా ఈరోజు ఏరియా వర్క్ షాప్, కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్ లో ఘనంగా ఆత్మీయ వీడుకోలను చేయడం అభినందించదగిన విషయమని, సింగరేణి సంస్థలో



రీనెవబుల్ ఎనర్జీ, సోలార్, థర్మల్ విద్యుత్తు ఉత్పత్తిలో డైరెక్టర్ చేసిన కృషి అమోఘమని సంస్థ పురోగతిలో తన వంతు పాత్ర నిర్వహించడం జరిగిందని, సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ అభివృద్ధి చెందడానికి డైరెక్టర్ కృషి ఎంతైనా ఉందని, పదవి విరమణ అనంతరం వారి శేష జీవితం ఆయురారోగ్య అష్టైశ్వర్యాలతో తులతూగాలని కోరారు. ఈ సందర్భంగా డైరెక్టర్ సత్యనారాయణ రావు మాట్లాడుతూ, సింగరేణి సంస్థలో వివిధ హోదాలలో పనిచేసే అత్యున్నత హోదా అయిన డైరెక్టర్ గా అవకాశం రావడం చాలా సంతోషకరమైన విషయమని, దీనికి సహకరించిన సంస్థ చైర్మన్ కి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలని తెలియజేశారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన కోల్డ్ హ్యాండ్లింగ్ ప్లాంట్ ఉద్యోగిని డైరెక్టర్ ఏరియా జనరల్ మేనేజర్ ప్రశంస పత్రాన్ని అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ సతీమణి హరిణి సత్యనారాయణ, జనరల్ మేనేజర్ సతీమణి ఉమారాణి శ్రీనివాస్, ఏరియా స్టోర్స్ డీజీఎం మల్లయ్య, సి హెచ్ పి ఎస్ ఇ చంద్రలింగం, డి వై ఎస్ ఈ శేఖర్, టింబర్ యార్డ్ ఇన్చార్జ్ రాజేశ్వర రావు, 6 మెన్ కమిటీ మెంబర్ బద్రి బుచ్చయ్య, పిట్ సెక్రటరీలు కుమారస్వామి, సల్ల తిరుపతి, ఏరియా స్టోర్స్ సి హెచ్ పి ఇతర అధికారులు, ఉద్యోగులు, మహిళా ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



## అన్నదాతలకు వర్షం మిగిల్చిన నష్టం

**మందమర్రి, ఆగస్టు 19, సూర్య మేజర్ న్యూస్**

ఇటీవల కురిసిన బారి వర్షాలు అన్నదాతలకు తీరని నష్టం మిగిల్చింది. అల్పపీడిన ప్రభావం నైరుతి రుతుపవనాల కారణంగా సాధారణం కంటే అధిక వర్షపాతం నమోదైన నేపథ్యంలో మందమర్రి మండలంలోని పొన్నారం గ్రామంలో పత్తి, వరి పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. గత మూడు



రోజులుగా కురిసిన భారీ వర్షాలకు పొన్నారం గ్రామ రైతులు పెంచాల బాబు, జాడి చంద్రయ్య, పెంచాల రాజన్న ల పత్తి, వరి పంట పూర్తిగా నీట మునగగా రైతులకు అపార నష్టం వాటిల్లింది. ఏపుగా పెరుగుతున్న పంట నీటి పాలయ్యింది. వర్షాలు, వరదల కారణంగా పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని, నష్ట పరిహారాన్ని చెల్లించాలని పొన్నారం రైతులు అధికారులను కోరుకుంటున్నారు.

## రామకృష్ణాపూర్ ఫోటోగ్రాఫర్స్

# నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

**రామకృష్ణాపూర్, ఆగస్ట్ 19, సూర్య మేజర్ న్యూస్**

వరల్డ్ ఫోటోగ్రఫీ డే సందర్భంగా రామకృష్ణాపూర్ లోని స్థానిక ఠాగూరు స్టేడియం లో సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరిగింది.. ఈ కార్యక్రమం లో యూనియన్ లో ఉన్న పలు సమస్యల పై చర్చించడం జరిగింది.. అలాగే యూనియన్ కార్యవర్గం సమయం పూర్తి కావడంతో నూతన కార్యవర్గం ని అందరి సభ్యుల ఏక అభిప్రాయం తో ఎన్నుకోవడం జరిగింది.. యూనియన్ అధ్యక్షులు గా చంద్రగిరి కుమారస్వామి (సెలెక్ట్ స్టూడియో), ప్రధాన కార్యదర్శి గా బండి అరుణ్ కుమార్ (కార్తికేయ



డిజిటల్ ), కోశాధికారీగా మస్కం స్వామి (శ్రీ చక్ర స్టూడియో) నియమించడం జరిగింది.. తదుపరి ఫోటోగ్రఫీ డే సందర్భంగా నూతన కమిటీ చే కేక్ కటింగ్ చేసి సభ్యు లందరికి శుభాకాంక్షలు తెలియచేసారు.. ఈ కార్యక్రమం లో గోక శ్రీనివాస్, ఏరావేన రవీందర్, ఎరవెల్లి శ్రీనివాస్, శీలం నాగేందర్, సతిష్, బానేష్, స్వామిగౌడ్, జి. శ్రీనివాస్, సందని, సుభాష్, సాయి సింగ్, శేఖర్, సాయికుమార్, సదానందం వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి పొంగింది.. ప్రజల మనసు దోసింది

**ఖానాపూర్ టౌన్ ఆగస్టు 19 సూర్య మేజర్ న్యూస్**

గోదావరి ఎగువ ప్రాంతంలో కురుస్తున్న భారీ వర్షాలకు ఖానాపూర్ పట్టణంలోని శ్రీరామ్ నగర్ శివారులో గల గోదావరి పొంగి పొర్లుతుంది.



గోదావరి పొంగిపొర్లుతున్న దృశ్యాలను చూడడానికి ఖానాపూర్ పట్టణ ప్రజలు తరలివచ్చినారు.గోదావరి పొంగిపొర్లుతున్న దృశ్యాలు ప్రజల మనసును ఎంతో గాను ఆకర్షించాయి. పరుగులు పెడుతున్న గోదావరి గలగల సవ్వడి ప్రతి ఒక్కరి మనసును దోచినట్టు ఉంది. ఖానాపూర్ పట్టణ ప్రజలే కాక చుట్టుపక్కల గ్రామాల వారు కూడా ఈ దృశ్యాలను తిలకించడానికి వస్తున్నారు.

## వినాయక మండపాలకు తప్పనిసరి పోలీసు అనుమతి

**- జైపూర్ ఎస్సై శ్రీధర్**

**జైపూర్, ఆగస్టు 19 సూర్య మేజర్ న్యూస్**

ఈనెల 27 నుంచి ప్రారంభమయ్యే వినాయక చవితి ఉత్సవాల సందర్భంలో గణేష్ మండపాలకు పోలీసు అనుమతి తప్పనిసరి అని జైపూర్ ఎస్సై శ్రీధర్ మంగళవారం తెలిపారు. మండపాల నిర్వాహకులు తప్పనిసరిగా పోలీస్ పోర్టల్‌లో పూర్తి వివరాలు నమోదు చేయాలని ఆయన సూచించారు. ఇందులో ఉత్సవ కమిటీ సభ్యుల వివరాలు, వాలంటీర్ల ఫోన్ నంబర్లు, మండపం పూర్తి చిరునామా తప్పనిసరిగా ఇవ్వాలని చెప్పారు.విగ్రహ ప్రతిష్టాపనలో మట్టి గణేశులకు ప్రాధాన్యత ఇవ్వాలని,



పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని సూచించారు. వివాదాస్పద ప్రదేశాల్లో మండపాల ఏర్పాటు చేయకూడదని, విద్యుత్ సంబంధిత జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరించారు. ఉత్సవాలు శాంతియుతంగా జరగడానికి పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు. అలాగే భద్రతా పరంగా ప్రతి మండపం వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.

సూర్య www.suryaa.com

బుధవారం 20 ఆగష్టు 2025

### తక్షణ సహాయం అందించేందుకు

# ప్రజలకు అందుబాటులో యంత్రాంగం

### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మందమర్రి, ఆగస్టు 19, సూర్య మేజర్ న్యూస్**

ప్రజలకు తక్షణ సహాయం అందించేందుకు అధికార యంత్రాంగం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మందమర్రి మండలం అందుగులపేట గ్రామంలో గతంలో పెద్ద వాగు పైన కూలిన వంతెనను, కల్వర్టు ప్రాంతాలను మంగళవారం మండల తహశీల్దార్ పి సతీష్ కుమార్ శర్మ తో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ప్రతీ వర్షాకాలం



వ్యవసాయ పనుల నిమిత్తం వెళ్ళే రైతులు, వ్యవసాయ కూలీలు ప్రమాదకర పరిస్థితుల్లో వాగు దాటడం జరుగుతుందని, రాకపోకలకు ఇబ్బందిగా మారిందని తెలిపారు. అలాగే పశువులు వాగు దాటే క్రమంలో నీటి ప్రవాహంలో మునిగి పైపుల్లో ఇరుక్కుని పశువులు మృతి చెందుతున్నాయని గ్రామ ప్రజలు తమ ఆవేదనను కలెక్టర్ కు తెలుపగా వర్షాలు తగ్గుముఖం పట్టాక కూలిన బ్రిడ్జిని తొలగిస్తామని జిల్లా కలెక్టర్ హామీ ఇచ్చారు. కలెక్టర్ దీపక్ కుమార్ మాట్లాడుతూ వరద పరిస్థితుల్లో ప్రజలకు తక్షణ సహాయం అందించేందుకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 24 గంటలు అందుబాటులో ఉంటూ తగు చర్యలు తీసుకుంటున్నామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఇన్చార్జ్ కడారి జీవన్ కుమార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ గణపతి, తిరుపతి రెడ్డి, కార్యదర్శి వీరేందర్, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

### కాగజ్‌నగర్ విజయ బస్తీలో అధిక వోల్టేజ్‌తో

# గృహోపకరణాలు దెబ్బతిన్నాయి

**కాగజ్నగర్ టౌన్ ఆగస్టు 19 సూర్య మేజర్ న్యూస్**

కాగజ్‌నగర్: పట్టణంలోని 4వ వార్డు విజయ బస్తీ ప్రాంతంలో మంగళవారం అధిక వోల్టేజ్ కారణంగా అనేక ఇళ్లలో విద్యుత్ పరికరాలు, ఎలక్ట్రానిక్ వస్తువులు దెబ్బతిన్నాయి. పేద ప్రజలు ఎక్కువగా నివసించే ఈ ప్రాంతంలో జరిగిన నష్టంతో బాధితులు ఆందోళన చెందుతున్నారు. ప్రజలు



స్థానిక ఎ.ఈ ని వెంటనే ప్రాంతాన్ని పరిశీలించి, నష్టం జరిగిన కారణాన్ని గుర్తించి, ప్రజలకు న్యాయం చేయాలని కోరుతున్నారు. మీకు కావాలంటే నేను దీన్ని చిన్నగా లేదా వార్తాపత్రిక హెడ్లైన్ స్టైల్‌లో కూడా తయారు చేసి ఇస్తాను. మీరు ఏ విధంగా కావాలనుకుంటున్నారు.

### చిత్రకళ ఉపాధ్యాయుడు శ్రీనివాస్ కు పద్మ చక్ర అవార్డు

**జైపూర్ ఆగస్ట్ 19 సూర్య మేజర్ న్యూస్**

జైపూర్ మండలం ఇందారం గ్రామానికి చెందిన ప్రముఖ చిత్రకళ ఉపాధ్యాయుడు శ్రీనివాస్ ప్రతిష్ఠాత్మక లి"పద్మ చక్ర అవార్డు %-% 2025"లిను అందుకున్నారు. తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ జిసిఎస్ వల్లూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ రవీంద్రభారతిలో జరిగిన ఘనమైన కార్యక్రమంలో ప్రముఖ హాస్య నటుడు, మాజీ మంత్రి బాబు మోహన్ చేతుల మీదుగా ఈ అవార్డు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్రం నలుమూలల నుండి పలువురు ఉపాధ్యాయులు, చిత్రకారులు, కవులు మరియు సాహితీ వేత్తలు పాల్గొన్నారు. ఉపాధ్యాయ వృత్తికి అంకితభావంతో పనిచేస్తూ, చిత్రకారుడిగా అనేకమందికి మార్గదర్శకుడిగా నిలిచిన శ్రీనివాస్ సేవలను గుర్తించి ఈ అవార్డు అందజేయడం గర్వకారణమని సంస్థ చైర్మన్ శ్రీనివాస రాజ్ తెలిపారు. చిప్పకుర్తి ఆర్ట్స్ అకాడమీని స్థాపించి అనేక మంది కళాకారులకు ఉపాధి కల్పించడం, తెలుగు సినీ రంగానికి పెయింటింగ్స్ అందించడం వంటి విశిష్ట కృషి ద్వారా ప్రత్యేక గుర్తింపు పొందిన శ్రీనివాస్ ను పలువురు అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడిన శ్రీనివాస్, "ఈ అవార్డు నాకు మరింత బలం, ప్రోత్సాహం ఇచ్చింది. గౌరవించిన సంస్థకు కృతజ్ఞతలు" అని తెలిపారు. స్థానిక చిత్రకారులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, వివిధ రంగాల ప్రముఖులు ఆయనను అభినందించారు.




# ఫర్టిలైజర్ షాపులలో ఆకస్మిక తనిఖీ

**లక్షెట్టిపేట, ఆగస్టు 19, సూర్య మేజర్ న్యూస్ :**

పట్టణంలో ఫర్టిలైజర్ షాపులను జిల్లా వ్యవసాయ అధికారి ఛత్రు నాయక్ మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూరియా సరిపడా రైతులకు అందుబాటులో ఉందని ఎవరైనా డీలర్స్




ఎరువులను అధిక ధరలకు విక్రయించినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. డీలర్లు విధిగా స్టాక్ బోర్డ్ అప్డేట్ చేయాలని సూచించారు. రైతుల అవసరం మేర మాత్రమే ఎరువులు తీసుకోవాలని, పంట కాల మొత్తానికి అవసరమైన ఫర్టిలైజర్ ఒకేసారి తీసుకోవడం వల్ల మిగతా రైతులకు ఇబ్బంది కలుగుతుందన్నారు. యూరియా అవసరానికి మించి వాడడం వల్ల చీడపీడలు వచ్చే ప్రమాదం ఉంటుందని తెలిపారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం జెండా వెంకటాపూర్, ఇటిక్యాల మరియు గుల్ల కోట ద్వారా 300 టన్నుల యూరియాను రైతులకు ఇదివరకే పంపిణీ చేశామన్నారు. ఈ తనిఖీలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీ చత్రునాయక్, సహాయ వ్యవసాయ సంచాలకులు గోపి, మండల వ్యవసాయ అధికారి ఆర్. శ్రీకాంత్ పాల్గొన్నారు.

### ఉద్యోగ విరమణ చేయబోతున్న సింగరేణి

## ఇ అండ్ ఎం డైరెక్టర్ సత్యనారాయణ

# దంపతులను ఘనంగా సన్మానం

**రామకృష్ణాపూర్, ఆగస్ట్ 19, సూర్య మేజర్ న్యూస్**

శ్రీశ్రీశ్రీ అలివేలు మంగ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఈ నెల ఉద్యోగ విరమణ చేయబోతున్న సింగరేణి ఇ అండ్ ఎం డైరెక్టర్ సత్యనారాయణ దంపతులను ఆలయ కమిటీ సభ్యులు మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ



మాట్లాడుతూ ఆలయ అభివృద్ధిలో కమిటీ సభ్యులు చేసిన కృషి అభినందనీయమన్నారు. దేవాలయంతో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఉద్యోగ విరమణ అయినప్పటికీ ఆలయ అభివృద్ధిలో అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ జిఎం ఎం.శ్రీనివాస్ దంపతులు, ఆలయ కమిటీ సభ్యులు వెంకటేశ్వరరావు, కోటేశ్వరరావు, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, కృష్ణ, కుమారస్వామి, పాల్గొన్నారు.

# ఆశావాహుల నుండి దరఖాస్తుల స్వీకరణ

**లక్షెట్టిపేట, ఆగస్టు 19, సూర్య మేజర్ న్యూస్:**

మండలంలోని పిఎస్ బోయవాడ, క్లబ్ రోడ్, ముల్కలగూడ, యుపిఎస్ కొత్త కొమ్ముగూడెం, బలరావ్ పేట, జెండా వెంకటాపూర్ పాఠశాలల్లో ప్రీ ప్రైమరీ బోధించుటకు టీచర్స్, విద్యార్థుల సంరక్షణకు ఆయాలను నియమించడానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు మండల విద్యాధికారి శైలజ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత కలిగిన వ్యక్తులు సంబంధిత పాఠశాల హెడ్మాస్టర్ కు ఈ నెల 21 లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ప్రీ ప్రైమరీ టీచర్ కు అర్హత ఇంటర్మీడియట్, ఆయాకు ఏడవ తరగతి అర్హత కలిగి ఉండాలన్నారు. దరఖాస్తు చేసుకునే వారు ఆ పాఠశాల యొక్క ఆవాసంకు సంబంధించిన వారై ఉండాలని, పూర్తి వివరాలకు మండల విద్యాధికారి కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

# ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం వేడుకలు

**కాగజ్నగర్ ఆగస్టు 19 సూర్య మేజర్ న్యూస్**

కాగజ్‌నగర్ ఫోటో-వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని ర్యాలీ నిర్వహించారు. రాజీవ్ గాంధీ చౌరస్తా నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ అనంతరం, ఫంక్షన్ హాల్లో ఫోటోగ్రఫీ పితామహుడు లూయిస్ మండే దాగ్యురె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. తరువాత కేక్ కటింగ్ చేసి వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.



### ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం

# ఫోటోగ్రాఫర్ లకి సన్మానం

**శ్రీరాంపూర్ ఆగస్టు 19 సూర్య మేజర్ న్యూస్:**

ప్రపంచ ఫోటో గ్రాఫీ దినోత్సవం సందర్భం గా మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని శ్రీరాంపూర్ లోని సాందీపని స్కూల్ లో మాజి సర్పంచ్ మల్లెత్తుల రాజేంద్రపాణి అద్వర్యం లో ప్రముఖ పాత్రికేయ ఫోటో గ్రాఫర్ లను



సన్మానించారు. వైద్య శ్రీనివాస్ (ప్రజా పాలన), మాదరబోయిన శ్రీనివాస్ (నమస్తే తెలంగాణ), పుప్పల వెంకటేష్, పరమేష్ (సిటీ కేబుల్), లను సన్మానించారు . ఈ కార్యక్రమం లో ట్రస్మా జిల్లా అనుబంధిత ప్రెసిడెంట్ రేగళ్ల ఉపేందర్, నస్పూర్ మండల అధ్యక్షులు మైదం రామకృష్ణ, సెక్రటరీ ఉట్ల సత్యనారాయణ, అంబాల రాజు కుమార్, తెరాస నాయకులు సుంకేనపల్లి రమేష్, గోపతి తిరుపతి, పెట్టెం నరేష్ , రఫీ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే దీక్షకు పద్మశాలీల మద్దతు

**కాగజ్ నగర్ టౌన్,ఆగస్టు 19 , సూర్య మేజర్ న్యూస్:**

కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాను టైగర్ కన్జర్వేషన్ రిజర్వ్ గా ప్రకటిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో నం 49ని రద్దు చేయాలని, పోడు భూముల సమస్యను పరిష్కరించాలని కోరుతూ సిర్పూర్ ఎమ్మెల్యే డా. పాల్వాయి హరీష్ బాబు చేపట్టిన సత్యాగ్రహ దీక్ష మంగళవారం తొ రెండవ రోజుకు చేరింది. ఈ సత్యగ్రహ దీక్షకు మద్దతుగా పద్మశాలి సంఘం వ్యవస్థాపకులు సిందం




చంద్రయ్య ,రాష్ట్ర నాయకులు నల్ల కనకయ్య , పద్మశాలి సంఘం మాజీ అధ్యక్షులు రాపల్లి సదనందం , మాజీ కార్యదర్శి గుల్లపల్లి నాగేశ్వరరావు ,కొంగ సత్యనారాయణ , కొమరం భీం జిల్లా పద్మశాలి సేవా సంఘం ప్రధాన కార్యదర్శి గడదాసు మల్లయ్య , కార్యవర్గ సభ్యులు నూతి సుదర్శన్ , కొంపెల్లి సుదర్శన్ , గడదా శంకరయ్య ,సిందం శ్రీనివాస్ , వలపదాసు రమేష్ ,దండ భీమయ్య , దాసరి నారాయణ , భోగ వెంకటేష్ పద్మశాలి సంఘం తరఫున ఎమ్మెల్యే చేపట్టిన సత్యాగ్రహ దీక్షకు సంఘీభావం తెలిపారు.

### వరద ముంపునకు గురైన పంట భూములను

# పరిశీలించిన ఏవో కృష్ణవేణి

**నేరడిగొండ ఆగస్టు 19 సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని కుప్టి గ్రామంలో మంగళవారం ఏవో కృష్ణవేణి భారీ వర్షాలకు దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించారు. ఏవో కృష్ణవేణి మాట్లాడుతూ వర్షాలతో నష్టపోయిన పంట భూములను అధికారులచే సర్వే



చేయిస్తామని రైతులు అందుబాటులో ఉండాలని కోరారు. ఏవో వెంట రైతులు బాధ వెంకటరమణ, కే ఉమేష్, ఆకుల రాజశేఖర్ తదితరులు ఉన్నారు.

### రెండవసారి అధ్యక్షులుగా

# పడాల లక్ష్మీనారాయణ ఏకగ్రీవం

**ఖానాపూర్ టౌన్ ఆగస్టు 19 సూర్య మేజర్ న్యూస్**

ఖానాపూర్ సీనియర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా పడాల లక్ష్మీనారాయణ



రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఈయన ఎన్నికైనట్లు ఎన్నికల ఇంచార్జ్ కారింగుల వెంకటేశ్వర్లు ప్రకటించినారు. రెండవసారి ఎన్నిక కావడం పట్ల సీనియర్ ప్రెస్ క్లబ్ పాత్రికేయులు, స్నేహితులు, పట్టణ ప్రముఖులు, రాజకీయ నాయకులు హర్షం వ్యక్తం చేసినారు.

## వరద నీటి ఉధృతికి దెబ్బతిన్న రోడ్లను
# త్వరితగతిన మరమ్మత్తులు చేయాలి
### -నిర్మల్ ఎమ్మెల్యే బిజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి

**సారంగాపూర్,ఆగస్టు 20,సూర్య మేజర్ న్యూస్**

గత కొద్ది రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు దెబ్బతిన్న రోడ్లను త్వరితగతిన మరమ్మతులు చేయాలని నిర్మల్ ఎమ్మెల్యే బిజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి అధికారులను ఆదేశించారు.మండలంలోని జామ్ గ్రామ సమీపంలో గల కల్వర్టు వరద నీటి ఉధృతితో కోతకు గురి కావడంతో మంగళవారం రోజు ఆయన పరిశీలించారు.అనంతరం మండలంలోని స్వర్ణ



ప్రాజెక్టును సందర్శించారు.స్వర్ణ ప్రాజెక్టు ప్రస్తుత నీటిమట్టం ఎగువ నుండి వస్తున్న వరద వివరాల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రాజెక్టు నుండి దిగువ కు నీటిని విడుదల చేసే సమయంలో ప్రజలను అప్రమత్తం చేయాలని,సూచించారు.ఆయన వెంట మండల ఎమ్మార్వో శ్రీదేవి,మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, రావుల రామ్నాథ్,బిజెపి మండల అధ్యక్షుడు కాల్వ నరేష్, నాయకులు తిరుమల చారి. విలాస్,వెంకటేష్ తదితర మండల నాయకులు పాల్గొన్నారు.

## భీంపూర్ మండలంలో నష్టపోయిన
# పంట పొలాలను పరిశీలిస్తూ బైక్ పై సుడిగాలి
### పర్యటన చేసిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**నేరడి గొండ ఆగస్టు 19 సూర్య మేజర్ న్యూస్**

భారీ వర్షాలతో నీట మునిగిన పంట పొలాలను పరిశీలించేందుకు సోమవారం ఎమ్మెల్యే అనిల్ జాదవ్ బైక్ పై సుడిగాలి పర్యటన చేశారు.



భీంపూర్ మండలంలోని కరంజి, గోమూత్రి అంతర్గావ్,అర్లి,వడూర్ గుబిడి, ధనోర, కరణ్ వాడి, పెన్ గంగ, గ్రామాలను నీట మునిగిన పంట పొలాలను పరిశీలించారు. పంట నష్టపోయిన రైతులకు అండగా ఉంటామని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ధైర్యం కల్పించారు. నష్టపోయిన ప్రతి రైతు నష్టపరిహారం ముందేలా ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకు వస్తారని అన్నారు. ప్రభుత్వంపై ఉత్తిగా వచ్చేలా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిర్, కెటీఆర్ ల దృష్టికి తీసుకు వెళ్తారని తెలిపారు. రైతులకు ఎకరాకు 25 వేల నష్టపరిహారం వచ్చేలా అసెంబ్లీలో ప్రస్తావిస్తానని రైతులకు భరోసా కల్పించారు. ఈ పర్యటనలో ఆయా గ్రామాల టిఆర్ఎస్ నాయకులు రైతులు తదితరులు ఉన్నారు.

## కుప్టి బ్రిడ్జి పై నుండి బోల్తా పడిన
# కంటైనర్ వ్యాన్ డ్రైవర్ మృతి

**నేరడిగొండ ఆగస్టు 19 సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని కు ప్టి బ్రిడ్జిపై నుండి మంగళవారం కంటైనర్ వ్యాన్ బోల్తా పడింది. ఎంహెచ్ 40 సిడి 18 38 గల కంటైనర్ వ్యాన్ ఆదిలాబాద్ వైపు నుండి నిర్మల్ పైపు వెళుతుండగా అదుపుతప్పి బ్రిడ్జిపై నుండి బోల్తా పడడంతో డ్రైవర్ అనిల్ అక్కడికక్కడే మృతి చెందాడు.ఇతను నాగపూర్ కు చెందిన వాడిగా గుర్తించారు. ఎస్సై ఇమ్రాన్ ఖాన్ కేసు నమో చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.



# ఘనంగా చాయాచిత్ర దినోత్సవ వేడుకలు



**మందమర్రి టౌన్, సూర్య మేజర్ న్యూస్**

మందమర్రి పట్టణ ఫోటో అండ్ వీడియోగ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మధుర స్మృతుల ప్రతిబింబం 186వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మంగళవారం పట్టణంలోని ఇండియన్ గ్యాస్



గోదాం పక్కన గల ఫోటో భవన్ లో అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ముందుగా ఫోటోగ్రఫీ పితామహుడు లూయిస్ డాగురె చిత్రపటానికి పట్టణ ఫోటో అండ్ వీడియోగ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు పసుల వెంకటస్వామి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించి, అసోసియేషన్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం సభ్యుల సమక్షంలో కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచిపెట్టి, వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమ ముఖ్య అతిథులైన మంచిర్యాల జిల్లా సీనియర్ ఫోటోగ్రాఫర్స్ వైద్య రవి, సోమ బాలాజీ, కల్లాటి రాజు, జయ శంకర్ లను శాలువాతో ఘనంగా సత్కరించి ఆత్మీయ జ్ఞాపికగా మెమెంటో అందజేశారు. అనంతరం సభ్యులంతా కలిసి బైక్ ర్యాలీగా బయలుదేరి సింగరేణి ఉన్నత పాఠశాల మనో వికాస్ విద్యార్థులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు వడ్లకొండ కనకయ్య గౌడ్, కోశాధికారి బద్రి సతీష్, గౌరవ సలహాదారులు నక్క తిరుపతి, ఎంవి సత్యనారాయణ, జాడి ముకుందం, వర్కింగ్ ప్రెసిడెంట్ వలస మణిరాజ్, ఉపాధ్యక్షులు నక్క పవన్, లక్కిరెడ్డి, అనిధర్ రెడ్డి, ఆర్ సుజిత్, తాళ్లపల్లి రమేష్, కార్యదర్శులు పసుల రవి, పగిడి రాజలింగు, ప్రచార కార్యదర్శులు, కందుకూరి శ్రీకాంత్, బన్నీ శివ, కార్యనిర్వహ కార్యదర్శి జూపక సది, మాజీ ఉపాధ్యక్షులు కామెర గణేష్, విక్టరీ అశోక్, కామెర మహేందర్, సభ్యులు సిహెచ్ రవి, మేడి అభిలాష్, ఐ మాక్స్ ప్రసాద్, బుజ్జి హరి, భారత్ వరుణ్, ఫోటో అండ్ వీడియో గ్రాఫర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఏరియాలో మల్టీ డిపార్ట్ మెంటల్ కమిటీ సమీక్షా సమావేశాలు

**మందమర్రి, ఆగస్టు 19, సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి సంస్థ స్థితిగతులను కార్మికులకు తెలియజేసేందుకు మందమర్రి ఏరియాలోని జనరల్ మేనేజర్ కార్యాలయ సిబ్బందికి, కెకె5 గని రెండోవ షిఫ్ట్ ఉద్యోగులతో బహుళ శాఖల (మల్టీ డిపార్ట్ మెంటల్) కమిటీ సమీక్ష సమావేశం నిర్వహించి అధికారులు కార్మికులకు అవగాహన కల్పించారు. సింగరేణి సంస్థ సి & ఎండీ ఎన్ బలరాం ఆదేశానుసారం మంగళవారం ఏరియాలోని జిఎం ఛాంబర్లో ఏర్పాటు చేసిన



కార్యక్రమంలో ఏరియ ఇంచార్జ్ జనరల్ మేనేజర్, కమిటీ చైర్మన్ ఆర్ విజయ ప్రసాద్, డీజీఎం (ఎఫ్ -ఏ) ఆర్.వి.ఎస్.ఆర్.కే ప్రసాద్, పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, ఎస్.ఈ, (ఐ ఈ) కె కిరణ్ కుమార్ లు పాల్గొని మందమర్రి ఏరియా జిఎం కార్యాలయ సిబ్బందికి, కేకే 5 రెండవ షిఫ్ట్ ల ఉద్యోగస్తులందరికీ మల్టీ డిపార్ట్మెంటల్ సమావేశాలు నిర్వహించారు. ఈ సమావేశంలో కంపెనీ ఉత్పత్తి ఉత్పాదకత లక్ష్యాలను సాధించిన విషయాలను, ఉపరితల గని, భూగర్భ గనులలో యంత్రాల వినియోగం సింగరేణిలో అమలు చేస్తున్న సంక్షేమ, ఆర్థిక విషయాలను విపులంగా చర్చించారు. అదేవిధంగా కంపెనీ భవిష్యత్తు ప్రణాళికలు, కంపెనీ ముందున్న సవాళ్లను, లక్ష్యాలను సాధించడానికి చేయాల్సిన పనులపై చర్చించారు. ఈ సందర్భంగా ఏరియ ఇంచార్జ్ జనరల్ మేనేజర్, కమిటీ చైర్మన్ ఆర్ విజయ ప్రసాద్ మాట్లాడుతూ ఉద్యోగస్తులు సింగరేణి సంస్థ సూచించిన సలహాలు సూచనలు పాటించడం ద్వారా బొగ్గు ఉత్పత్తి ఉత్పాదకత పెరుగుతుందని, అందరూ నిబద్ధతతో తమకు కేటాయించిన పనులను చేయడం వలన అనుకున్న లక్ష్యాలను చేరుకుంటామని, తమ పనితనాన్ని మెరుగుపరచుకోవడం వలన లక్ష్య సాధన సులువు అవుతుందని అన్నారు. ఈ సందర్భంగా బొగ్గు ఉత్పత్తిని పెంపొందించడానికి ఉత్తమ సూచన చేసిన ఉద్యోగులకు బహుమతి అందజేశారు. ఈ కార్యక్రమంలో కేకే గ్రూప్ ఏజెంట్ రాంబాబు, ఏఐటియుసి అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ కంది శ్రీనివాస్, ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, డీజీఎం (ఎఫ్ %ఁ% ఏ) ఆర్.వి.ఎస్.ఆర్.కే ప్రసాద్, ఎస్.ఈ, (ఐ ఈ) కె కిరణ్ కుమార్, గ్రూపు ఇంజనీర్ రాంప్రసాద్, కేకే 5 గని మేనేజర్ శంభునాథ్ పాండే, రక్షణ అధికారి రమేష్, సంక్షేమ అధికారిని రవళి, ఉద్యోగులు పాల్గొన్నారు.




# కొనసాగుతున్న ఎమ్మెల్యే డా.పాల్వాయి హరీష్ బాబు నిరవధిక నిరహార దీక్ష

### -జీవో నెంబర్ 49ని రద్దు చేయాలని డిమాండ్

**కాగజ్నగర్ టౌన్ ఆగస్టు 19 సూర్య మేజర్ న్యూస్**

కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాను టైగర్ కన్జర్వేషన్ రిజర్వుగా ప్రకటిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో నం.49ని రద్దు చేయాలని, పోడు భూముల సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు సోమవారం చేపట్టిన నిరవధిక నిరాహార దీక్ష మంగళవారం రెండవ రోజుకు చేరుకుంది. పోడు భూములు సాగు చేసుకుంటున్న రైతులకు తరచూ ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించాలని, జీఓ 49ను శాశ్వతంగా రద్దు చేయాలనే డిమాండ్ తో ఈ నెల 18వ తేదీన పోడు రైతులు, ఆదివాసులు. బాధితులతో కలిసి కాగజ్ నగర్ ఫారెస్ట్ కార్యాలయం ముట్టడి కి ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు పిలుపునివ్వగా, పోలీసులు ఎమ్మెల్యేను ముందస్తుగా హౌస్ అరెస్ట్ చేశారు. పట్టణంలోని సర్ సిల్క్ కాలనీలో గల ఎమ్మెల్యే ఇంటి వద్ద భారీగా పోలీసులను మోహరించారు. అదే విధంగా నియోజకవర్గంలోని ఆయా ప్రాంతాలకు చెందిన బిజేపి నాయకులను సైతం ఎక్కడికక్కడే అరెస్ట్ చేసి వివిధ పోలీస్ స్టేషన్లకు తరలించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు ఇంట్లోనే నిరవధిక నిరాహార దీక్ష ను ప్రారంభించారు. పోడు భూముల సమస్య పరిష్కరించేంత వరకు తాను దీక్ష ను కొనసాగిస్తానని ప్రకటించారు. మరో వైపు ఎమ్మెల్యే చేపట్టిన ఈ దీక్షకు మంగళవారం పద్మశాలి సేవా సంఘం పదాధికారులతో పాటు పోడు రైతులు, ఆయా ప్రాంతాల ప్రజలు మద్దతు పలికారు. ఇదిలా ఉండగా జీఓ నెంబర్ 49ని రద్దు చేసి, పోడు సమస్యను పరిష్కరించేందుకు చొరవ చూపాలని కోరుతూ శాసనసభ స్పీకర్ కు ఎమ్మెల్యే లేఖ రాశారు. కాగా నిరవధిక నిరాహార దీక్ష లో కూర్చున్న ఎమ్మెల్యేకు వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించారు.

